Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# 150 కోట్ల మంది భారతీయుల చూపు కామారెడ్డి వైపు



### చారిత్రాత్మక తీర్పు ఇవ్వండి: రేవంత్ రెడ్డి

**యదార్థవాది, కామారెడ్డి, 15 నవంబరు :** 150 కోట్ల మంది కామారెడ్డి వైపు చూస్తున్నారని, కామారెడ్డి ఎన్నికల తీర్పు భారత దేశ చరిత్రలో గొప్ప తీర్పుగా నిలవాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కోరారు..కామారెడ్డిలో జరిగిన ఎన్నికల కాంగ్రెస్ సభలో మాట్లాడుతూ, పది సంవత్సరాలు కష్టాలు పడ్డామని, కేసీఆర్‌కు తిరిగి చెల్లించే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచం మొత్తం కామారెడ్డి వైపు చూస్తోంది. ఎమ్మెల్యేగా ఎక్కడైనా గెలుస్త కానీ కేసీఆర్‌కు బుద్ధి చెప్పడానికి కామారెడ్డికి వచ్చిన. కామారెడ్డి రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతోంది. కర్ణాటకలో గెలిచినట్లుగానే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోనూ జెండా ఎగురవేస్తుంది.. 'డబ్బు, మద్యంతో ప్రజలను మభ్యపెట్టి గెలవాలనుకుంటున్నాడు కేసీఆర్. తెలంగాణలో ఉచిత కరెంట్, మైనార్టీలకు రిజర్వేషన్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మనతో లేరు కానీ ఆయన హయాంలో 12 వేల కోట్ల రూపాయల కరెంటు బకాయిల రద్దు చేశారు. ప్రశ్న పత్రాల లీకేజీ , ఉచిత కరెంట్, మిషన్ కాకతీయ, మేడిగడ్డ, పాలమూరు ప్రాజెక్టు గురించి కేసీఆర్ మాట్లాడతలేదు అంటూ రేవంత్ విరుచుకుపడ్డారు. 24 గంటల ఉచిత విద్యుత్‌పై కామారెడ్డి చౌరస్తాలో చర్చకు సిద్ధమని,. తెలంగాణలో 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు

మిగతా 2లో

# ప్రాంతీయ పార్టీలదే హవా

## జాతీయ పార్టీల హవా ఉండదు :ముఖ్యమంత్రి కేసీఆర్



**యదార్థవాది, నిజామాబాద్, 15 నవంబరు :** రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలదే హవా ఉంటుంది.. ఈ జాతీయ పార్టీల హవా ఉండదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. 2024 తర్వాత దేశంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే.. ఏక పార్టీ ప్రభుత్వం రాదు. అన్ని ఎంపీలు మనం గెలుచుకుంటే బీఆర్ఎస్ తడాఖా అప్పుడు ఢిల్లీలో చూపెడుదాం అని కేసీఆర్ చెప్పారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నాం. హిందూ, ముస్లిం, క్రైస్తవుల అనే తేడా లేకుండా అన్ని మతాల ప్రజలను కలుపుకొని పోతున్నాం. అందర్నీ సమానంగా ఆదరిస్తున్నాం. ప్రతి స్కీంలో అందరూ భాగస్వామ్యం అవుతున్నాం. అన్ని మతాల వారిని సమానంగా చూస్తున్నాం. తెలంగాణ కల్చర్ గంగా జమునా తెహజీబ్. హిందూ, ముస్లింలు అందరూ సోదరుల్లా కలిసి ఉండి మొత్తం ప్రపంచానికి ఉదాహరణగా ఉంటున్నాం. పదేండ్లలో ఒక్కసారంటే ఒక్కసారి కూడా కర్ఫ్యూ లేదు, కల్లోలం లేదు. బ్రహ్మాండంగా శాంతియుతంగా ముందుకు పోతున్నాం. లా అండ్ ఆర్డర్ పటిష్ఠంగా మెయింటెన్ చేస్తున్నాం. రాష్ట్రాన్ని అద్భుతంగా ముందుకు తీసుకుపోతున్నాం.. బీఆర్ఎస్ ముమ్మాటికి సెక్యులర్ పార్టీ అని కేసీఆర్ స్పష్టం చేశారు.

### బీజేపీ మతపిచ్చితోని మంటలు పెట్టే పార్టీ..

బీజేపీ మతపిచ్చితోని మంటలు పెట్టే పార్టీ. మాటమాటకు మతం పిచ్చి మాటలు. ప్రజలను డివైడ్ చేయడం వంటి పనులు చేస్తోంది. బీజేపీ మనకు ఎంత మోసం చేసిందంటే.. దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. 100 ఉత్తరాలు రాశాను కానీ ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. నవోదయ పాఠశాలలు ఇవ్వలేదు. జిల్లాకో నవోదయ పాఠశాల ఉండాలన్న చట్టాన్ని ఉల్లంఘించారు మోదీ. వంద సార్లు అడిగాను. ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వలేదు. బావుల కాడ మోటర్లకు మీటర్లు పెట్టాలని చెప్పరు.. నేను పెట్టలేదు. ఇందుకు ఐదేండ్లకు రూ. 25 వేల కోట్లు కట్ చేశారు. బడ్జెట్ కట్ చేసి, నవోదయ, మెడికల్ కాలేజీ ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటు

మిగతా 3లో

# ఫైనల్‌లో భారత్

## సెమి ఫైనల్ కోహ్లీ రికార్డ్

- వన్డేల్లో సచిన్ టెండూల్కర్ ఫీట్ బద్దలు
- 50 సెంచరీలతో విరాట్ అరుదైన ఘనత
- ఏడు వికెట్లతో సెమి వీరవిహారం
- శ్రేయస్ అయ్యర్ ధనాధన్ సెంచరీ



**ముంబై, 15 నవంబరు :** టీమ్ఇండియా రికార్డు స్థాయిలో వరుసగా పదో విజయంతో

మిగతా 2లో

# కేసీఆర్ కుటుంబంలో కుర్చీ పంచాయితీ

- కేటీఆర్‌ను సీఎం చేయాలంటూ ఒత్తిడి
- అలాచేస్తే హరీశ్, కవిత పార్టీని చీలుస్తారు
- ఎన్నికల తర్వాత కుక్కలు చింపిన విస్తరే
- బీఆర్ఎస్‌కు సీట్లు.. కాంగ్రెస్‌కు ఓట్లు రావు
- కేసీఆర్ దోపిడీ బయటపడుతుందనే
- మోటార్లకు మీటర్లు పెట్టలేదు
- కాంగ్రెస్‌లో నేతలందరూ సీఎం అభ్యర్థులే
- బీజేపీ వస్తేనే తెలంగాణలో సుస్థిర పాలన
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలు



**యదార్థవాది, కరీంనగర్/కామారెడ్డి/బిచ్కుంద, 15 నవంబరు :** "ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే సీఎం కుర్చీ పంచాయితీ మొదలవుతుంది. ఇప్పటికే లొల్లి నడుస్తోంది. కేటీఆర్‌ను సీఎం చేయాలంటూ కుటుంబ సభ్యులు కేసీఆర్‌పై ఒత్తిడి తెస్తున్నారు. ఇది ఆ పార్టీ పతనానికి

మిగతా 3లో

# కర్ణాటకలో అన్నదాత ఆత్మఘోష

- సగటున నెలకు 50 మంది రైతుల బలవన్మరణాలు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే 300 మంది సూసైడ్



**యదార్థవాది, హైదరాబాద్, 15 నవంబరు :** కర్ణాటక పరిస్థితి పెనం లోంచి పొయ్యిలో పడ్డట్టు అయింది. గత బీజేపీ ప్రభుత్వ అసమర్థత, అవినీతికి విసిగివేసారిన కన్నడ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం

మిగతా 2లో

# జీహెచ్ఎంసీ పరిధిలోని 15 స్థానాలకు 312 మంది అభ్యర్థులు పోటీ




**యదార్థవాది, హైదరాబాద్, 15 నవంబరు :** తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. బుధవారం నాటికి నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది. దీంతో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. ఈ మేరకు అధికారులు అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. గ్రేటర్ హైదరాబాద్

మిగతా 3లో

# బీజేపీతోనే బీసీ సీఎం



**యదార్థవాది, కరీంనగర్, 15 నవంబరు :** ఉపఎన్నికల్లో కేసీఆర్ చేపను రాకినట్టు రాకిండని బీజేపీ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బ్రాహ్మణపల్లిలో ఎన్నికల ప్రచారంలో ఈటల మాట్లాడుతూ.. నేను ఈసారి డబ్బులు ఖర్చు పెట్టే స్థితిలో లేనని అన్నారు. ధైర్య లక్ష్మి మాత్రమే నా దగ్గర ఉందని తెలిపారు. బెల్ట్ షాపులు బంద్ చేస్తే జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొనివచ్చారని తెలిపారు. కేంద్రం నిధులు ఇవ్వకపోతే గ్రామపంచాయితీ సఫాయి కార్మికులకు కూడా జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. బలహీనవర్గాలకు రాజ్యాధికారం రాలేదు కాబట్టి మోదీ హామీ ఇచ్చారని తెలిపారు. మొత్తం తెలంగాణ ఓట్లు వేస్తేనే బీసీ సీఎం సాధ్యం అవుతుందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే అర్హులందరికీ

మిగతా 5లో

# చంద్రబాబుకు గుండె సమస్య



**యదార్థవాది, విజయవాడ, 15 నవంబరు:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు గుండె సమస్య ఉన్నట్లు తేలింది. చంద్ర బాబు కంటి ఆపరేషన్, హెల్త్ కండిషన్ వివరాలను హైకోర్టుకు ఆయన లాయర్లు సమర్పించారు. 'చంద్రబాబు కుడి కంటికి శస్త్ర చికిత్స జరిగింది. ఆయన గుండె సంబంధిత సమస్యతో బాధప డుతున్నారు. చంద్రబాబు నాయుడు గుండె పరిమాణం పెరిగింది. గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో సమస్యలు ఉన్నాయి. తగిన విశ్రాంతి తీసుకోవాలి. మధుమేహం అదుపులో ఉంచి జాగ్రత్తలు పాటించాలి' అని వైద్యులు చెప్పారని చంద్రబాబు లాయర్లు కోర్టుకు వివరించారు. కాగా 15 రోజుల కిందట చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే. జైలు నుంచి విడుదలైన తర్వాత కంటి ఆపరేషన్ చేయించుకున్న

మిగతా 4లో

# లోయలో పడిన బస్సు

## 36 మంది మృతి



**శ్రీనగర్, నవంబర్ 15:** జమ్ముకశ్మీర్‌లోని దొడ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. అస్సర్ ప్రాంతంలో బస్సు లోయలో పడింది. ఈ ప్రమాదంలో 36 మంది ప్రాణాలు కోల్పోయినట్టు ప్రస్తుత సమాచారం. ఈ సంఖ్య

మిగతా 4లో



యదార్థవాది, అశ్వారావుపేట, 15 నవంబర్ : నా ఓటు శ్రీమంతుడు లేదు, నా ఓటు అమ్ముకునేంత స్థితిలో నేను లేను, ఎందుకంటే నా ఓటు ఎంతో విలువైనదంటూ అశ్వారావుపేటలో ఓ యువ వ్యాపారి ఏర్పాటు చేసిన బోర్డు అందరినీ అకర్షిస్తుంది, అలోచింపజేస్తుంది. ప్రస్తుతం ఎన్నికల్లో ఓటు కొనుగోలు చేసేందుకు పార్టీలు అధిక ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో వ్యాపారి ఏర్పాటు చేసిన ఓటు విలువ సందేశం ఎంతో విలువైనదిగా కనిపిస్తుంది. అశ్వారావుపేట పట్టణంలోని భద్రాచలం రోడ్డులో సెల్ దుకాణ వ్యాపారి శీమకుర్తి జితేంద్ర తను కూర్చునే వెనుక బాగంలో ఓటు విలువను వివరిస్తూ బోర్డును ఏర్పాటు చేసారు. నిత్యం ఈ దుకాణానికి వందలాది మంది వస్తుంటారు. ప్రతి ఒక్కరూ యువ వ్యాపారి ఏర్పాటు చేసిన బోర్డును చూస్తున్నారు. ఓటును అమ్ముకో కూడదని, మంచి నాయకుడిని ఎన్నుకనేందుకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఉద్దేశంతోనే బోర్డు ఏర్పాటు చేసనట్లు యువ వ్యాపారి తెలిపారు.

## ఐదు నియోజకవర్గాలకు ముగ్గురు అబ్జార్వర్ల నియామకం



యదార్థవాది, భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్- 15, నవంబర్ : జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో జనరల్ అబ్జార్వర్లను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక బుధవారం చెప్పారు. కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్స్ గా కమల్ కిశోర్, హరి కిషోర్, గణేష్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణకు నియమించినట్లు ఆమె వివరించారు. కొత్తగూడెం సాధారణ పరిశీలకులు కమల్ కిషోర్ సింగరేణి ఇల్లందు గెస్ట్ హౌస్ లో పని దినములలో సాయంత్రం 4 గంటలనుంచి 5 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఏమైనా సమాచారం ఉంటే అతనికి 6303743371కు కాల్ చేసి అందించవచ్చని చెప్పారు. అదేవిధంగా ఇల్లందు, పినపాకలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన హరి కిషోర్ ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు భద్రాచలం ఐటిసి విశ్రాంతి భవనం లో అందుబాటులో ఉంటారన్నారు. ఈయన ముఖ్యంగా సరపాక, బూర్గంపాడు మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ 6303713285 నంబర్ కు కాల్ చేసి సమస్యలను తెలియచేయాలన్నారు. అశ్వారావుపేట, భద్రా చలం నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఎస్.గణేష్ సింగరేణి విశ్రాంతి భవనం, ఇల్లందు గెస్ట్ హౌస్ లోనే సాయంత్రం 5 గంటల నుండి 6 వరకు అందుబాటులో ఉంటా రన్నారు. ఇతనికి 6303715534 నంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అందుబాటులో ఉంటారని కలెక్టర్ చెప్పారు.

## కర్ణాటకలో అన్నదాత ఆత్మఘోష

(మొదటి పేజీ తరువాయి భాగం)

అప్పగిస్తే పరిస్థితి మరింత దిగజారింది. ముఖ్యంగా వ్యవసాయ రంగం ఈ ఆరు నెలల్లో కుదేలైంది. సాగుకు నిరంతర విద్యుత్తు ఇస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, రెండు, మూడు గంటలకు మించి సరఫరా చేయకపోవటంతో చేతికొచ్చిన పంటలు కండ్ల ముందే ఎండిపోయాయి. దీంతో గుండె పగిలిన రైతన్న దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు ఒడిగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మే నెలలో కొలువుదీరింది మొదలు సెప్టెంబర్ చివరి నాటికి 300 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినట్టు అధికారిక లెక్కలే చెప్తున్నాయి. అంటే సగటున నెలకు 50 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మే-సెప్టెంబర్ మధ్య ఆత్మహత్యల కంటే అక్టోబర్‌లో రైతుల ఆత్మహత్యల సంఖ్య ఎక్కువేనని ఆ రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

### కాంగ్రెస్ హామీలను నమ్మి నట్టేట మునిగింది

కర్ణాటకలో సహజసిద్ధంగా మెట్ట పంటలకు అనువైన నేలలు ఉన్నాయి. జొన్న, సజ్జ, కందులు, మక్కజొన్న, మిర్చి వంటి వాణిజ్య పంటలను అధికశాతం సాగు చేస్తారు. మొదట వీటిని వర్షాధారంగా సాగుచేసి పంట చివరలో ప్రాజెక్టులు, చెక్ డ్యామ్‌లు, గొట్టపు బావుల ద్వారా నీరు అందించటం అనవాయితీ. తాము అధికారంలోకి వస్తే వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించింది. దీంతో రైతులు ఆ పార్టీకి పట్టం కట్టారు. అయితే ఆ హామీని తుంగలో తొక్కిందా సర్కారు. రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. మొదట 7 గంటలు అని, తర్వాత 5 గంటలు అని మాట మార్చింది. కానీ, లో వోల్టేజీ సమస్యతో 2-3 గంటలకు మించి సరఫరా చేయలేదు. వ్యవసాయశాఖ లెక్కల ప్రకారమే 65 లక్షల హెక్టార్లలో చేతికొచ్చిన పంటలు ఎండిపోయాయి. ఈ నష్టం విలువ రూ.33,700 కోట్లు అని అక్కడి ప్రభుత్వమే ప్రకటించింది. కండ్ల ముందు పంట చేతికి రాకుండా పోవటంతో రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్యుత్తు ఉత్పాదన పడిపోవటం, వర్షాభావ కరువు పరిస్థితులతో రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నట్టు సీఎం సిద్ధరామయ్య కేంద్రానికి లేఖ రాశారు. బీజేపీని గద్దె దించి కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టారన్న కక్షతో ప్రధాని మోదీ తమ రాష్ట్రంపై కక్ష కట్టారని ఆయన బాహాటంగానే కేంద్రంపై విరుచుకుపడ్డారు.

పాయం వెంకటేశ్వర్లు గెలుపును ఎవరూ ఆపలేని సిపిఐ మణుగురు మండల కార్యదర్శి జంగమోహన్ రావు, ఎస్కే సర్వర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాదాడి రాజేష్ లు స్పష్టం చేసారు. పాయం గెలుపును కాంక్షిస్తూ బుధవారం సిపిఐ, కాంగ్రెస్, వైఎస్ ఆర్, పార్టీల నాయకులు కార్యకర్తలు సమితి సింగారంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో 5 ఏళ్లుగా అవినీతి, అక్రమ పాలన నడుస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పాలనకు, కేసీఆర్ నియంత్రత్వానికి రాష్ట్ర ప్రజలు ముగింపు పాలక నున్నారని చెప్పారు. ఇంతకాలం కేసీఆర్ ఇచ్చేది తక్కువ ప్రచారం ఎక్కువ చేసి ప్రజలను మభ్య పెడుతూ వస్తున్నాడని విమర్శించారు. ఎన్నికాల ఏడాదిలోనే వందల కోట్లు అభివృద్ధి ముసుగు తొడిగించి ఎమ్మెల్యే లకు కమిషన్ల కోసం నిధులు మంజూరు చేసినట్లు ఆరోపించారు. ఆ కమిషన్ల దబ్బుతోనే బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు ఈ ఎన్నికల్లో విచ్చలవిడియా డబ్బులు వెదజల్లు తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి



అవసరమైన పథకాలు అందుతాయన్నారు. సోనియా గాంధీ చాలా మానవత్వంతో, దూరపు దృష్టితో 6 గ్యారంటీలు ప్రజల కోసం ప్రకటించారన్నారు. దింతో సామాన్యుడికి న్యాయం జరుగుతుందన్నారు. బీజేపీ తో కుమ్మకైనా బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ను ఓడించి సెక్యులర్ పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థులను ని గెలిపించుకోవాలని గడప గడప కు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రజలనుంచి ఈ పథకాల పట్ల విశేషంగా స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంగి వీరయ్య, వార్డు మెంబర్లు కణితి సత్యనారాయణ, వజ్జా వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి జారేను గెలిపించు కుంటాం

### అధ్యక్షులు గాంధీ

యదార్థవాది, అన్నపురెడ్డిపల్లి - 15, నవంబర్ : అశ్వరావుపెట నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ ను ఎట్టిపరిస్థితిలో నైనా గిలిపించు కుంటామని మండల అధ్యక్షులు వనమా గాంధీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు తమ పార్టీకి, అభ్యర్థులకు శ్రీరామ రక్ష గా నిలిచి విజయానికి దోహదం చేయబోతున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేసారు. బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రచార రాష్ట్ర కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వగ్రామం కల్లూరు మండలంలోని నారాయణపురం గ్రామానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. అక్కడ జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. పొంగులేటి మండల నాయకులను నియోజకవర్గం స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్



పార్టీ అధికారంలోకి రావడం ఖాయనని నాయకులకు ఆయన భరోసా కల్పించారు. 6 గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆ పథకాలే కాంగ్రెస్ ను గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాంధీ తోపాటు పర్స వెంకట్, వేముల రమణ, నర్సారావు, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

# హైకమాండ్ నిర్ణయమే మనకు శిరోధార్యం..

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

యదార్థవాది, సత్తుపల్లి - 15, నవంబర్ : కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ నిర్ణయమే మా అందరికీ శిరోధార్యమని రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కో కన్వీనర్ పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కల్లూరు మండలంలోని నారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థిని డాక్టర్ మట్టా రాగమయి, ఈమె భర్త కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు లతో కలిసి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో పొంగులేటి సమావేశామైయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ ఆశించడం తప్పు కాదన్నారు. ఆశించిన వారందరికీ అధిష్టానం టికెట్లు ఇవ్వలేదుకదా అన్నారు. రానంత మాత్రాన పార్టీకి ద్రోహం చేయకూడన్నారు. ప్రభుత్వం ఏర్పడితే ఇంకా అనేక పదవులు ఉంటాయికదా అందులో అధిష్టానం కష్టపడిన వారికి సర్దుబాటు చేస్తుందన్నారు. ఇందుకోసం వారికి ప్రధాన నాయకులతో ఉండే సత్సంబంధాలను వినియోగించుకోవన్నారు. హై కమాండ్ నిర్ణయించిన అభ్యర్థికి పార్టీ నిర్ణయాన్ని శిరోధర్యంగా భావించి విజయం కోసం కృషి చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ఆశావహులందరికీ మంచి అవకాశాలున్నాయన్నారు.ఈ వాస్తవాన్ని గ్రహించి మూడు రంగుల జెండాను గెలిపించాలని కోరారు. అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి



విస్తృతంగా తీసుకు వెళ్లాలని అవే మనకు, పార్టీకి శ్రీరామ రక్ష లాంటివన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ వెనుక కార్యకర్తల కష్టం, దాంబా చారాలకు పోకుండా ఇంటింటికి చేసిన వెల్లి పథకాల ప్రచారం వల్లే అక్కడ భారీమెజారిటీతో గెలిచి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. అందుకే మనం కూడా కాంగ్రెస్ ప్రకటించిన పథకాలను ప్రజల్లో వివరించడం ద్వారా విజయం సాధిస్తామన్నారు. ఆ పథకాలు వివరించడం ద్వారానే ఓట్లు రాబట్టారన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయికి సత్తుపల్లి ఓటర్లలో మంచి అదరాభి మానాలు ఉన్నాయన్నారు. వారంతా ప్రలోభాలకు గురికాకుండా చూసే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ సమావేశంలో ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫైనల్‌లో భారత్

(మొదటి పేజీ తరువాయి భాగం)

వరల్డ్‌కప్ ఫైనల్లో అడుగుపెట్టింది. బుధవారం జరిగిన తొలి సెమీఫైనల్లో భారత్ 70 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి నాలుగోసారి ప్రపంచకప్ తుదిపోరుకు అర్హత సాధించింది. 2015, 2019లో సెమీఫైనల్లో పరాజయాలు ఎదుర్కొన్న రోహిత్ సేన.. ఈ సారి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విశ్వరూపం కనబర్చింది. పూర్తి సన్నద్ధతతో మెగాటోర్నీలో అడుగు పెట్టిన టీమ్‌ఇండియా.. సెమీస్‌లోనూ అదే జోరు కొనసాగించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్.. నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 397 పరుగులు చేసింది. కింగ్ కోహ్లీ (113 బంతుల్లో 117బీ 9 ఫోర్లు, 2 సిక్సర్లు) వన్డేల్లో 50వ సెంచరీ నమోదు చేసుకుంటే.. శ్రేయస్ అయ్యర్ (70 బంతుల్లో 105బీ 4 ఫోర్లు, 8 సిక్సర్లు) మెరుపు శతకంతో ఆకట్టుకున్నాడు. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ (29 బంతుల్లో 47బీ 4 ఫోర్లు, 4 సిక్సర్లు) మరోసారి జట్టుకు అద్భుతమైన ఆరంభాన్నివ్వగా.. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (66 బంతుల్లో 80 నాటౌట్‌బీ 8 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. చివర్లో కేఎల్ రాహుల్ (20 బంతుల్లో 39 నాటౌట్‌బీ 5 ఫోర్లు, 2 సిక్సర్లు) విలువైన పరుగులు జోడించాడు. ఫలితంగా భారత్ నాకౌట్‌లో సంపూర్ణ ఆధిపత్యం కనబర్చుతూ.. కొండంత స్కోరు చేసింది. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్ సౌథీ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో న్యూజిలాండ్ 48.5 ఓవర్లలో 327 పరుగులకు ఆలౌటైంది. డారిల్ మిషెల్ (119 బంతుల్లో 134బీ 9 ఫోర్లు, 7 సిక్సర్లు) భారీ సెంచరీతో ఆకట్టుకోగా.. కెప్టెన్ కేన్ విలియమ్సన్ (69బీ 8 ఫోర్లు, ఒక సిక్సర్), గ్లెన్ ఫిలిప్స్ (41బీ 4 ఫోర్లు, 2 సిక్సర్లు) పోరాడారు. భారత బౌలర్లలో షమీ 7 వికెట్లతో చరిత్ర సృష్టించగా.. బుమ్రా, సిరాజ్, కుల్దీప్ తలా ఒక వికెట్ పడగొట్టారు.

ఆస్ట్రేలియాతో లీగ్ మ్యాచ్‌లో భారీ లక్ష్యాన్ని దాదాపు ఛేదించినంత పనిచేసిన న్యూజిలాండ్.. ఈ సారి కూడా భయపెట్టింది. ఒక దశలో కివీస్‌కు చేజింగ్ పెద్ద కష్టం కాదు అనిపించినా.. షమీ తన అద్వితీయ బౌలింగ్‌తో న్యూజిలాండ్‌ను ఇంటి బాట పట్టించాడు. షమీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. గురువారం రెండో సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ మ్యాచ్ విజేతతో ఆదివారం అహ్మదాబాద్‌లో టీమ్‌ఇండియా అమీతుమీ తేల్చుకోనుంది.

### సంక్షిప్త స్కోర్లు

భారత్: 397/4 (కోహ్లీ 117, శ్రేయస్ 105బీ సౌథీ 3/100), న్యూజిలాండ్: 48.5 ఓవర్లలో 327 ఆలౌట్ (డారిల్ 134, విలియమ్సన్ 69బీ షమీ 7/57).

### గురువును మించిన శిష్యుడు

అండర్-19 ప్రపంచకప్‌లో రాణించి.. తొలిసారి భారత జట్టుకు ఎంపికైన విరాట్ కోహ్లీని డ్రెస్సింగ్ రూమ్‌లో అప్పటి సీనియర్లు ర్యాగింగ్ చేశారు. టీమ్‌లోకి కొత్తగా ఎవరు వచ్చినా.. మొదట సచిన్ టెండూల్కర్ కాళ్లు మొక్కాలని.. అది డ్రెస్సింగ్ రూమ్ నియమమని ఆట పట్టించారు. నిజమే అనుకున్న కోహ్లీ మారు మాట్లాడకుండా మాస్టర్ కాళ్ల మీద పడ్డాడు. ఇదంతా ముందే తెలిసినా.. సహచరుల చిలిపి చేష్టలకు ముసిముసి నవ్వులు నవ్వుకున్న సచిన్ టెండూల్కర్.. ఇన్నేండ్ల తర్వాత ఆ సందర్భాన్ని గుర్తు చేసుకున్నాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక సెంచరీల రికార్డును బ్రేక్ చేసిన కోహ్లీపై ఎక్స్ వేదికగా.. సచిన్ ప్రశంసలు కురిపించాడు. 'తొలిసారి నిన్ను (కోహ్లీ) భారత డ్రెస్సింగ్ రూమ్‌లో కలిసినప్పుడు.. సహచరుల ప్రోద్బలంతో నా పాదాలను తాకావు. ఆ సమయంలో నవ్వు ఆపుకోలేకపోయా. కానీ అనతి కాలంలోనే ఆటపట్ల నీకున్న అంకితభావం.. నైపుణ్యంతో నువ్వు నా మనసును తాకావు. నాకు చాలా ఆనందంగా ఉంది. ఓ చిన్న కుర్రాడు.. ఇప్పుడు ఇలా 'విరాట్' ప్లేయర్‌గా ఎదగడం సంతోషాన్నిస్తుంది. నా రికార్డులు భారతీయుడు బద్దలు కొట్టడం కంటే గొప్ప విషయం ఇంకేముంటుంది. అదీ ప్రపంచకప సెమీఫైనల్ లాంటి పెద్ద మ్యాచ్‌లో.. నా సొంత మైదానంలో కావడం మరింత ప్రత్యేకం' అని సచిన్ ఎక్స్‌లో రాసుకొచ్చాడు.

యదార్థవాది, అశ్వారావుపేట, 15 నవంబర్ : జనసేన, బిజెపికి ఒక్క సారి అవకాశం ఇవ్వాలని , పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆదరించాలని జనసేన అభ్యర్థి ముయ్యబోయిన ఉమాదేవి కోరారు. బుధవారం పట్టణంలోని లహరి గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అమె జనసేన బిజెపి నాయకులతో కలసి మాట్లాడారు. ఈ సంధర్భంగా పట్టణానికి చెందిన శ్రవణ్ శాస్త్రిని జనసేన పార్టీలోకి కండువ కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ డేగల రాము మాట్లాడుతూ జనసేన ఆధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో అశ్వారావుపేట అసెంబ్లీ బరిలో పోటీ చేస్తున్నామని, బ్యాలెట్ పత్రంలో 9వ నెంబర్‌ఓ గాజుగ్లాసు గుర్తు తమకు కేటాయించబడిందని తెలిపారు. బిజెపి మండల అధ్యక్షులు మెట్టా వెంకటష్ జిల్లా నాయకులు కొండా మాట్లాడుతూ జనసేన అభ్యర్థి కి బిజెపి పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుందని, ఉమ్మడిగా గెలిపించుకుంటామని అన్నారు. సమావేశంలో జనసేన టౌన్ అధ్యక్షులు అయ్యప్ప, మండల సహయ కార్యదర్శి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 17 న మణుగూరులో రాహుల్ గాంధీ రోడ్ షో

### కార్నర్ మీటింగ్ కోసం భారీగా తరలి రావాలి: సిపిఐ నేత అయోధ్య, అభ్యర్థి పాయం




యదార్థవాది, పినపాక - 15, నవంబర్ : ఎన్నికల ప్రచార నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఈ నెల 17న మణుగూరు వస్తున్నట్లు నాయకులు చెప్పారు. ఈ మేరకు బుధవారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య లు మాట్లాడారు. రాహుల్ గాంధీ రోడ్ షో తోపాటు కార్నర్ మీటింగ్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు భారీగా తరలి వచ్చి రాహుల్ కు స్వాగతం పలకడమే కాక ప్రసంగాన్ని వినాలని కోరారు. బిఆర్ ఎస్, బీజేపీల అవినీతి పాలనపై రాహుల్ రాష్ట్రంలో, దేశవ్యాప్తం గాను నిజాయితీగా పోరాటం చెస్తున్నారన్నారు. అందుకోసం మన్నంత ప్రాంతాల వారీగా సెక్యులర్ పార్టీల అభ్యర్థులను గెలిపించు కోవాల్సిన బాధ్యత ఉందన్నారు. పినపాక నియోజక వర్గంలోని తమ పార్టీల నాయకులు, కార్యకర్తలు రాహు ల్ రోడ్ షో కు బాధ్యతగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. సానుభూతి పరులను కూడా పెద్దఎత్తున తరలించి నియోజక వర్గంలో తమ సత్తాయేంటో అవినీతి పాలకులకు చూపెట్టాలని కోరారు.

## వేపలగడ్డ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్



యదార్థవాది, కొత్తగూడెం టౌన్ - 15, నవంబర్ : ఈ నెల 30వ తేదీన జరుగనున్న శాసనసభ ఎన్నికలల్లో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండాలని, ఓటు హక్కు వినియోగానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్ తెలిపారు. బుధవారం కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలో గల సుజాతనగర్ మండలంలో వేపలగడ్డ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాలలో సురక్షిత మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్, దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ర్యాంపులు, దివ్యాంగుల సహాయార్థం వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఓటు హక్కు వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక అధికారులను కోరారు. పోలింగ్ కేంద్రాల్లో చేస్తున్న ఏర్పాట్లు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ బూతు స్థాయి అధికారులను అభినందించారు. ఈయన వెంట లైజన్ అధికారి జినుగు మరియన్న తదితరులు పాల్గొన్నారు.

## 150 కోట్ల మంది భారతీయుల చూపు కామారెడ్డి వైపు

(మొదటి పేజీ తరువాయి భాగం)

నిరూపిస్తే అటు కొడంగల్‌లో, ఇటు కామారెడ్డిలో నేను నామినేషన్ ఉపసంహరించుకుంటానని మరోసారి తేల్చి చెప్పారు టిపిసిసి చీఫ్.. నేడు 3 గంటల వరకు నామినేషన్ ఉపసంహరణకు టైం ఉంది. లాగ్‌బుక్‌లు తీసుకుని కామారెడ్డికి రా' అని రేవంత్ సవాల్ విసిరారు.

### దొరల రాజ్యానికి..ప్రజల రాజ్యానికి పోటీ.. షబ్బీర్ అలీ

'కామారెడ్డిలోని పచ్చని భూములపై కేసీఆర్ కన్ను పడింది. కామారెడ్డిలో కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి పోటీ చేయలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. రేవంత్ రెడ్డి పోటీ చేయడం కామారెడ్డి ప్రజల అదృష్టం. కామారెడ్డిలో దొరల రాజ్యానికి ప్రజల రాజ్యానికి మధ్య పోటీ జరుగుతోంది. ప్రతి కార్యకర్త నేనే రాహుల్ గాంధీ, నేనే సోనియా గాంధీ, నేనే రేవంత్ రెడ్డి, నేనే షబ్బీర్ అలీ అని భావించుకొని పనిచేయాలి' అని షబ్బీర్ అలీ కోరారు.



యదార్థవాది, భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ – 15, నవంబర్ : రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డా.వినీత్ కోరారు. బుధవారం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లాగ్ మార్చ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు మార్చ్ నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ కు ప్రజలంతా హాజరై తమ ఓటు విధిగా వెయ్యాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహిస్తున్నామన్నారు. మద్యం, నగదు, ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమాలు ప్రకారం వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వివాదాలకు, ఘర్షణలకు దూరంగా ఉండాలని జిల్లా ప్రజలను ఆయన కోరారు.

## జీహెచ్ఎంసీ పరిధిలోని 15 స్థానాలకు 312 మంది అభ్యర్థులు పోటీ

(మొదటి పేజీ తరువాయి భాగం)

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 15 నియోజకవర్గాలకు 312 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ 15 నియోజకవర్గాల్లో 20 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. రంగారెడ్డి జిల్లాలోని 6 నియోజకవర్గాల పరిధిలో 173 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇబ్రహీంపట్నంలో 28 మంది, ఎల్బీనగర్‌లో 38, మహేశ్వరంలో 27, రాజేంద్రనగర్‌లో 25, శేరిలింగంపల్లిలో 33, చేవెళ్లలో 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వికారాబాద్ జిల్లాలోని 3 నియోజకవర్గాల్లో 48 మంది పోటీలో ఉన్నారు. పరిగిలో 15, వికారాబాద్‌లో 12, తాండూరులో 21 మంది పోటీ చేస్తున్నారు.

గజ్వేల్ నియోజకవర్గంలో 44 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 70 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో 39 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక్కడ 19 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 173 మంది బరిలో మిగిలారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి అత్యధికంగా 24 మంది పోటీ చేస్తుండగా, గద్వాల నుంచి 20 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నారాయణపేటలో కేవలం ఏడుగురు మాత్రమే పోటీలో ఉన్నారు.

## ప్రాంతీయ పార్టీలదే హవా

(మొదటి పేజీ తరువాయి భాగం)

వేయాలి. ఇవన్నీ ఆలోచించాలి. ఆలోచించి ఓటు వేయాలి. ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయొద్దు. ఈ విషయాలపై బీజేపీ నాయకులను నిలదీసి అడగండి. కాంగ్రెస్, బీజేపీ తెలంగాణకు లాభం చేయలేదు.. నష్టం చేశాయి. తెలంగాణను కాంగ్రెస్ ముంచితే, బీజేపీ పదేండ్ల నుంచి కృష్ణాలో మన వాటా తేల్చదు. దబ్బులు రానివ్వదు. ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వదు.. ఇలా చాలా ఇబ్బంది పెడుతుంది అని కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అశ్వారావుపేట అసెంబ్లీ బరిలో 14 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. అశ్వా రావుపేట అసెంబ్లీకి మొత్తం 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసారు. సోమవారం జరిగిన నామినేషన్ల పరిశీలనలో రెండు నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. బుధవారం జరిగిన నామి నేషన్ల ఉపసంహరణలో ఏడుగురు అభ్యర్థులు తాటి నవీన్, మూడ్ రవిచందర్, వాసం పోలయ్య, అరియం ప్రశాంత్, ఎం కిరణ్, కంగాల కల్లయ్య, సున్నం నాగమణి నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.ప్రస్తుతం అశ్వారావుపేట అసెంబ్లీ బరిలో ఉన్న 14 మంది అభ్యర్థుల పేర్లు, గుర్తుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1,పిట్టల అర్జున్‌రావు (సిపిఎమ్) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు, 2.ఆదినారాయణ జారె ( భారత జాతీయ కాంగ్రెస్) హస్తం గుర్తు, 3.మడకం ప్రసాద్ (బహుజన సమాజ్ పార్టీ) ఏనుగు గుర్తు, 4.మెచ్చా నాగేశ్వరరావు(భారత రాష్ట్ర సమితి) కారు గుర్తు, 5. ఊకే రవి(గోండ్వాన దండకారుణ్య పార్టీ) తూర ఉదుతున్న మనిషి గుర్తు, 6. కన్నెబోయిన వెంకటనర్సయ్య(గోండ్వాన గణతంత్ర పార్టీ)



రంపం గుర్తు, 7. పద్దం వెంకటరమణ (అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ ) చపాతి రోలర్ గుర్తు, 8.మనుగొండ వెంకటముత్యం ( భారత చైతన్య యువజన పార్టీ ) గన్నా కిసాన్ గుర్తు, 9. ముయ్యబోయిన ఉమాదేవి (జనసేన పార్టీ ) గ్లాస్ టంబ్లర్ గుర్తు, 10. అంగోతు కృష్ణ (స్వతంత్ర) బ్యాట్ గుర్తు, 11. ఊక్తే ముక్తేశ్వరరావు (స్వతంత్ర) బిస్కట్ గుర్తు, 12.కిషోర్ కల్లూరి (స్వతంత్ర) కత్తెర గుర్తు, 13.కుంజా నాగమణి (స్వతంత్ర) గ్యాస్ సిలెండర్ గుర్తు, 14. తంబళ్ళ రవి (స్వతంత్ర) స్టెత్‌స్కోప్ గుర్తులు కేటాయించారు.

## ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారిణి , కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



యదార్థవాది, జగిత్యాల, 15 నవంబర్ : సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలని మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం లకు జిల్లా ఎన్నికల అధికారిణి , కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం రోజున ఐడీవోసీ లోని సమావేశ మందిరంలో ఎన్నికల కమిషన్ పరిశీలకులతో కలిసి కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల మాడల్ కోడ్ కండక్ట టీం లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు టీం లోని అధికారులు వారి విధులను సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే వారి పట్ల నిఘా ఉండాలని, ఓటర్లను భయభ్రాంతులకు గురి కాకుండా యం.సి.సి. టీం లు పర్యవేక్షించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో టీం లకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, జగిత్యాల, ధర్మపురి సాధారణ పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర, వ్యయ పరిశిలకులు షీల్ ఆశిష్, వివిధ నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్, యం.సి.సి. టీం లు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబంలో కుర్చీ పంచాయితీ

(మొదటి పేజీ తరువాయి భాగం)

దారితీయనుంది" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కామారెడ్డి జిల్లా బిచ్కుందలో బుధవారం బీజేపీ జుక్కల్ అభ్యర్థి అరుణతార తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేళ్ల కాలంలో కేటీఆర్‌ను సీఎం చేయకుండా ఏం చేశారంటూ కేసీఆర్‌ను ఆయన భార్య, కోడలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ వర్గాలే చెబుతున్నాయన్నారు. ఈసారి గెలిచి కేటీఆర్‌ను సీఎం చేస్తే కవిత, హరీశ్ చెరో పదిమంది ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్‌ను చీలుస్తారని.. ఆ పార్టీ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరి అవుతుందని, మధ్యంతర ఎన్నికలు తప్పవని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో అందరూ సీఎం అభ్యర్థులమని ప్రకటించుకుంటున్నారని సంజయ్ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ గెలిస్తే సీఎం కుర్చీ కోసం తన్నుకునే పరిస్థితులు వస్తాయన్నారు. 6 గ్యారెంటీల సంగతి దేవుడెరుగు.. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు అమ్ముడుపోకుండా గ్యారెంటీలు ఇవ్వగలరా!? అని సవాల్ చేశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీట్లు రావని, కాంగ్రెస్‌కు ఓట్లు రావని వ్యాఖ్యానించారు. సుస్థిర పాలన కావాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. బీసీని సీఎం చేస్తామని ప్రధాని మోదీ ప్రకటించడంతో కేసీఆర్‌కు నిద్రపట్టక బీజేపీపై అబద్ధాల దాడి మొదలు పెట్టారని విమర్శించారు. మోటార్లకు మీటర్లు పెడితే విద్యుత్తు కొనుగోళ్ల పేరిట సాగించిన దోపిడీ బయటకు వస్తుందని.. అందుకే కేసీఆర్ ఆ పనిచేయలేదని వ్యాఖ్యానించారు. కానీ, కేంద్రం రూ.25 వేల కోట్లు ఆపిందంటూ అబద్ధాలాడుతున్నారని సంజయ్ మండిపడ్డారు. కేంద్రం ఏమీ ఇవ్వలేదంటున్నారని.. భువనగిరి ఎయిమ్స్, నవోదయలు, సైనిక్ స్కూల్, మెడికల్ కాలేజీలను ప్రగతి భవన్, ఫాం హౌజ్‌లో కష్టపడి పనిచేసి తెచ్చిందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లాగా బీజేపీ ఏక్ నిరంజన్ పార్టీ కాదన్నారు. తమ ఎమ్మెల్యేలు, అధిష్ఠానం కలిసి సీఎం పోస్టుపై నిర్ణయం తీసుకుంటారన్నారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంతకైనా దిగజారుతాయి

ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమైందని.. రెండోస్థానం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని సంజయ్ అన్నారు. ఓట్లు, సీట్ల కోసం ఆ పార్టీలు ఎంతకైనా దిగజారుతాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ, కేటీఆర్ అసలు పేర్లు రౌల్ విన్సీ, కల్వకుంట్ల అజయ్‌రావు అని, గంగుల కమలాకర్ దారుస్సలాం పోయి టోపీ పెట్టుకుని కరీంనగర్ కమ్రుద్దీన్‌గా మారాడని విమర్శించారు. తాను ధర్మాన్ని, ప్రజలు, కార్యకర్తలను నమ్ముకుంటే, గంగుల మాత్రం ఓటుకు పదివేలు, లక్ష సెల్‌ఫోన్లను నమ్ముకున్నడని ఆరోపించారు. రాష్ట్రంలో రజాకార్ల పాలన అంతం కావాలంటే సాధు సంతులారా.. అర్చకులారా.. బయటకు రండి. హిందూ సమాజాన్ని ఏకం చేసి ఓటు బ్యాంకుగా మార్చండి అని కోరారు.

### సీఎం..సీఎం.. అంటే ఉన్న పోస్టు కూడా ఊడతది

బిచ్కుందలో రోడ్ షో సందర్భంగా కార్యకర్తలు సంజయ్‌కు అపూర్వ స్వాగతం పలికారు. సీఎం..సీఎం.. అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో ఇలా అనే పార్టీ అధ్యక్ష పోస్టు ఊడబీకారని సంజయ్ అన్నారు. ఇప్పుడున్న పోస్టునూ ఊడగొట్టవద్దని కోరారు.

## టీఆర్ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- సాదరంగా ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి.
- పార్టీ కండువాలు కప్పిన కర్ణాటక వైద్య ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి దినేష్ గుండురావు



యదార్థవాది, హనుమకొండ,15 నవంబర్ : కాజీపేట 47 వ డివిజన్ బాపూజీ నగర్ లో డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్ డివిజన్ నాయకులు నాగరాజు ల ఆధ్వర్యంలో టీఆర్ఎస్ బీజేపిల నుండి పలువురు నాయకులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాజీపేట బాపూజీ నగర్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు పాల్గొని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కర్ణాటక మంత్రి దినేష్ గుండు రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ

కాజీపేటలో భారీగా కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కొందరు పార్టీలో చేరుతున్న వారిని చదరగొట్టే ప్రయత్నం చేశారని, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్ ఓటమిని ఒప్పుకోకనే ఒప్పుకున్నట్లు భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అబద్దాలతో మాయమాటలతో అప్పులు చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు కొనుగోలు ద్వారానే గెలవాలని వక్రబుద్ధిని చూపిస్తున్న టీఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే విజయభాస్కర్ ఆటలు సాగవని ప్రజలంతా తిరుగుబాటుకు సిద్ధమయ్యారని తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది నిరుద్యోగ సమస్య నిర్మూలన కోసమని, నీళ్లు నిధులు మాయమయ్యాయని, కల్వకుంట్ల కుటుంబానికి సొంతమయ్యాయని కల్వకుంట్ల కుటుంబానికి కాపలదారుగా ఉంటున్న స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తన ఆగడాలను మానుకోవాలని బల ప్రయోగాల వల్ల ప్రజలు భయపడరని ఎంత ఒత్తిడికి గురి చేస్తే అంతా పైకి లేస్తారని గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక, తట్టుకోలేక మతిభ్రమించి, ఎమ్మెల్యే వినయ్భాస్కర్, తన అనుచరులు ఏం చేస్తున్నారో వారికి అర్థం కావడంలేదని, ఎలక్షన్ కమిషన్ ద్వారా అనుమతులు తీసుకొని కార్యక్రమం ఈరోజు నిర్వహించుకుంటా ఉంటే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని చదరగొట్టే ప్రయత్నం చేస్తూ, గుండాగిరికి పాల్పదే ప్రయత్నం చేశారని, ఈసీ తప్పకుండా ఇలాంటి చర్యలను నిర్మూలించే కార్యక్రమాలు చేయాలని, ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని టీఆర్ఎస్ నాయకుల వల్ల, స్థానిక ఎమ్మెల్యే వినయ్భాస్కర్ వల్ల కొందరు యువకులు భయభ్రాంతులకు గురవుతున్నారని దానికి నిదర్శనమే నేటి కాజీపేట బాపూజీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని చదరగొట్టిన విధానం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎవ్వరి కి భయపడవద్దని మీకు ఎల్లవేళలా అండదండగా ఉంటానని నాయిని రాజేందర్రెడ్డి భరోసా ఇచ్చారు.

పేదల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని ఈ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాజీపేట ను పూర్తిగా స్థానిక ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్ నిర్లక్ష్యానికి గురిచేసి అదోపతి పాలు చేశారని, కళకళలాడే కాజీపేట ను వెలవెలబోయే విధంగా చేశారని, ప్రజలందరూ తిరుగుబాటుకు సిద్ధమయ్యారని, ఈ ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీని బొంద పెడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శైలజ, రేణుక, అనిత, కలావతి, నిహారిక, నాగమణి, ఒజున్నిసా, మమత, జ్యోత్స్న, భాగ్య, ఝాన్సీ, కార్తీక్, సోను, పృథివి, శోభ, పవన్, చిన్న బాబు, నాగరాజు, బాలకృష్ణ, కొమురమ్మ, సరస్వతి, సానియా, జరీన, రాధిక, అస్మా తదితరులు ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్ అసెంబ్లీ ఏఐసీసీ ఇంచార్జ్ సందీప్ జగిర్ధర్ పిసిసి పార్లమెంట్ ఇంచార్జ్ శోభారాణి మరియు జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుష్ మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి సంచు అశోక్, ఇప్ప శ్రీకాంత్, గరిగే శివ, టి. మానస మధు, అరూరి సాంబయ్య, కొండా శివ, సారయ్య, దువ్వ రాజులూ, దువ్వ వీర వెంకట రాజులూ, దువ్వ రేవతి, బబ్లు ( బిలాల్ ) బాలక్రిష్ణ, సిరాజుద్దీన్, హలీముద్దిన్ పోగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు,





యదార్థవాది, డోర్నకల్, 15 నవంబర్ : డోర్నకల్ లో కారు రయ్ రయ్ మంటూ దూసుకుపోతుంది.భారాస అభ్యర్థి రెడ్యా నాయక్ మూడు పర్యాయాలు ప్రచారం హోరెత్తించారు. స్థానిక మున్సిపల్ ప్రజా ప్రతినిధులు బుధవారం ఆరో,పదమూడు వార్డుల్లో ప్రచారం చేపట్టారు.గడప గడపకూ వెళ్లి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు కొత్త మ్యానిఫెస్టో అమలుతో కలిగే ప్రయోజనాలను తెలుపుతున్నారు.మళ్లీ రెడ్యా నాయక్ ను ఆశీర్వదిస్తే అండగా ఉంటామని భరోసానిస్తున్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. మా జీవితాల్లో వెలుగులు నింపిన 'రెడ్యా నాయక్ సార్ కే' మా ఓటంటూ ప్రజలు వెల్లువలా మద్దతిస్తున్నారు.కార్యక్రమంలో పురపాలక చైర్మన్ వాంకుడోత్ వీరన్న,తేజావత్ సంధ్య రమేష్, పోటు జనార్ధన్, నేలమర్రి సైదులు,నిట్టగనుపుల రమేష్, కొంగల వీరభద్రం, పాషా,జాల రమేష్,వీరబోయిన ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## రెడ్ క్రాస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పిల్లలకు స్పోర్ట్స్ సామాగ్రి పంపిణీ



యదార్థవాది, హైదరాబాద్, 15 నవంబర్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ వైస్ చైర్మన్ కే విజయ్ కుమారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ మాసబ్ ట్యాంక్ లోని బాల్ బడి పిల్లలకు మన దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన పిల్లల దినోత్సవం సందర్భంగా బాల బడి పిల్లలకు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ సీనియర్ అడ్వైజరీ కమిటీ సభ్యులు బెజవాడ సుబ్బ లక్ష్మమ్మ, కృష్ణారెడ్డి దంపతుల చేతులు మీదుగా స్పోర్ట్స్ సామాగ్రిని మరియు బిస్కెట్ ప్యాకెట్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమిరెడ్డి గారు మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటుగా శారీరకంగా దృఢంగా ఉండాలని వ్యాయామాన్ని కూడా పిల్లలు చిన్నతనం నుంచి అలవాటు చేసుకోవాలని తెలిపారు. సినిమా హీరో శ్రీ తేజ, రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏ.వి రావు గారు, రెడ్ క్రాస్ సికింద్రాబాద్ కన్వీనర్ ఆయూబ్ ఖాన్, మాజీ ఎం.సీ మెంబర్ మహమ్మద్ రియాజుద్దీన్, రెడ్ క్రాస్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్, టీచర్లు, హైదరాబాద్ జిల్లా శాఖ రెడ్ క్రాస్ సిబ్బంది వెంకట్ ,ఏపీ లక్ష్మి, సత్యలక్ష్మి ,సందీప్ ,గోపాల్ మరియు బాల్ బడి టీచర్లు పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఓడిపోతామనే పార్టీ నేతలు ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నా బీఆర్ఎస్ నేతలు

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



యదార్థవాది, ఖమ్మం, 15 నవంబర్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ నేతలకు తెలుసు...అందుకే ఆ పార్టీ నేతలు ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ.."ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ఉంది.

డబ్బును నమ్ముకొని రాజకీయం చేస్తుంది మీము కాదు.. బీఆర్ఎస్ పార్టీనే. ఎవరు డబ్బును నమ్ముకొని రాజకీయం చేస్తున్నారో తెలంగాణ ప్రజలకు తెలుసు. 72 నుంచి 78 సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది" అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ చెప్పుతో కొట్టాలి అని నిన్న ఒక నేత అన్నడు. మేమూ మాట్లాడగలం. బూటుతో కొట్టాలి అని నేను కూడా అనగలను. బూతులు మాట్లాడే నాయకులకు పోలింగ్ బూతుల్లోనే సమాధానం చెప్పాలి. బి ఆర్ ఎస్, బిజెపి ఎన్నటికీ ఒక్కటి కాదు. మా బిల్లులు ఆపారు, మాకు నిధులు రాకుండా చేశారు. బోరు బావుల దగ్గర మీటర్లు పెట్టలేదని 35 వేల కోట్లు ఆపింది కేంద్రం. బిజెపి పై మేము పోరాటం చేస్తున్నాం, కేంద్రం మా మీద కక్ష్య సాధింపు చర్యలకు పాల్పాడుతున్నదని అన్నారు.

## తెలంగాణలో కర్ణాటక ఫార్ములా

**యదార్థవాది, సూర్యాపేట, 15 నవంబరు :** పోటీ చేసే అభ్యర్థులను గెలిపిస్తే టిక్కెట్ లు రాని వారికి పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పదవులు అనే విధానాన్ని కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో అమలుచేసి విజయం సాధించింది. అదే ఫార్ములా తెలంగాణలో అమలుచేస్తుంది. అందులో భాగంగానే సూర్యాపేట లో అసమ్మతి నేతగా నామినేషన్ వేసిన పటేల్ రమేష్ రెడ్డి నామినేషన్ ఉపసం హరించే విధంగా,కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పావులు కదిపింది. ఈ రోజు ఉదయం మల్లు రవి, రాహుల్ చౌదరి లు సూర్యాపేట కు వచ్చి అసమ్మతి నేత పటేల్ రమేష్ రెడ్డి తో చర్చలు జరిపారు. అనంతరం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి తన నామినేషన్ ను ఉపసంహరించుకున్నారు. త్వరలోనే పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని ఆయన కలవనున్నారు.. సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గెలుపు కొరకు పనిచేస్తానని ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలే మరోసారి గెలిపిస్తాయి

### కాచిగూడ ఎన్నికల ప్రచారం కాలేరు వెంకటేష్



**యదార్థవాది, హైదరాబాద్, 15 నవంబరు:** అన్ని రంగాల అభివృద్ధికి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిన కెసిఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని అంబర్పేట టిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కాచిగుడా జైన మందిరంలో పూజలు నిర్వహించి, అక్కడ నుండి వెంకట రమణ థియేటర్, బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రాంతాల్లో, ప్రజల మధ్య ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహిస్తూ, స్థానిక అపార్టుమెంట్ల వారిని కుడా కలిసారు. ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి కృషి చేస్తూ అనేక రకాలుగా మంచి చేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ను బలపర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాచిగుడా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు భీష్మ దేవ్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలు చేయగలరా...

### ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**యదార్థవాది, సత్తుపల్లి -15, నవంబర్ :** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ఎంత మాత్రం ఆచరణ సాధ్యం కాదని బిఆర్ ఎస్ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కనీసం సంవత్సరానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ ఉంటేగాని ఈ పథకాల అ మలు అవుతాయన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారం కోసం ముఖ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ పథకాలు అమలు చేయటం ప్రారంభిస్తే రైతులకు ఉచిత విద్యుత్ పథకం అటుకెక్కు తుందన్నారు. పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ ఇవ్వలేరన్నారు. ఈ రెండు రంగా ల్లోనూ తీవ్ర సంక్షోభం నెలకొంటుందిని విమర్శించారు. రైతులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి అవకాశాలు కోల్పోతారన్నారు. పంటల ఉత్పత్తి తక్కువై చాలా నష్టం వాటిల్లుతుందన్నారు. అప్పుడు మన రాష్ట్రం దిగవతల వైపు చూడాల్సిన దుస్థితి నెలకొంటుందన్నారు. ఫలితంగా ఆహార ఉత్పత్తుల ధరలు పెరుగుతాయన్నారు. పరిశ్రమలు కూడా విద్యుత్ కోత వలన ఉత్పత్తులను తగ్గించుకోవలసి ఉంటుం దన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇక్కడ తగ్గుతాయి వివరిం చారు. కాంగ్రెస్ పార్టీ ముందు చూపు లేని విధంగా అధికారమే పర మావధిగా నోటికి వచ్చిన పథకాలన్నింటినీ ఓటర్లను మభ్యపెట్టడానికి ప్రకటించిందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు అభివృద్ధి కాముకులన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మూడోసారి ప్రమాణ స్వీకారం చేసి హ్యాట్రిక్ సాధిస్తారని ఆశభావం వ్యక్తం చేసారు. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాల్లోనే కొత్త చరిత్రను లిఖిస్తారన్నారని కొనియాడారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అందరికి అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ పథకాలను రద్దు చేస్తారని హేచ్చరిం చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ విజయం అంటే సామాన్య ప్రజల విజయ మేనన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు బిఆర్ఎస్ ను ఉమ్మడి ఖమ్మం జిల్లాప్రజలు ఆదరించకపోయినా అభివృద్ధిలొ ఎటువంటి పక్షపాతం చూపెట్టలేద న్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం నిధులను కేటాయిస్తున్న కెసిఆర్ కు మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఈ సమావేశం అనంతరం సండ్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

- మరోసారి ఆశీర్వధిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**యదార్థవాది, తాందూర్, 15 నవంబరు :** కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యేఅభ్యర్థి దుర్గం చిన్నయ్య కోరారు.తాందూర్ మండలంలోని బోయపల్లి అంకుశం చౌటపల్లి శ్రీ ఇంక్లైన్ నర్సాపూర్ బెజ్జాల గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కేవలం ఎన్నికలకు ముందు డబ్బు సంచులతో వచ్చి పోటీ చేసేవారు కావలెనొ, స్థానికంగా ఉండి అభివృద్ధి చేసే తాను కావాలెనొ, అని ప్రజలే నిర్ణయించుకోవాలని కోరారు. గతంలోచెన్నూరులో కాంగ్రెస్ అభ్యర్థి వినోద్ నుఅక్కడి ప్రజలు నాలుగుసార్లు ఓడించారని, ఇప్పుడు బెల్లంపల్లి కి డబ్బు సంచులతో వచ్చి పోటీ చేస్తున్నాడని అన్నారు. వినోద్ కు కోట్ల డబ్బులు ఉండవచ్చాని,నాకు నియోజకవర్గ ప్రజలు ఉన్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో అభివృద్ధి పనులు చేయడంలో తన శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి సంబంధం లేని ప్రజల మధ్యలో ఉండని వ్యక్తి ఎన్నికలు వస్తేనే హైదరాబాద్ నుండి డబ్బు సంచులతో వచ్చి అక్కడక్కడ నోట్ల కట్టలతో తప్పుడు ప్రచారాలతో మభ్యపెట్టే వారి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. చెన్నూర్ 4



సార్లు పోటీచేస్తే ఒక సారి గెలిచి మంత్రి ఆయన ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే తాను కావాలా, ఎన్నికలు వస్తేనే ప్రజలను మాయమాటలతో మోసం చేసే అద్దె ఇంటి లాంటి ఆయన కావాలా ప్రజలు ఆలోచించాలని కోరారు.

బీఆరెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని చెప్పారు. మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ కు పట్టం కట్టాలని ప్రజలను అభ్యర్థించారు. ఎంపిపి ప్రణయ్ కుమార్, జెడ్పిటిసి బాణయ్య, ఎంపిటిసి బుగ్గ ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి, సర్పంచులు బీమా సునీత, చీమల శంకర్, రాజమొగిలి, గాజుల సుజాత, ఉప సర్పంచులు రౌతు వెంకటేశం,కొత్తపల్లి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తాందూరి బాపూరావు,రామగోని మహిధర్ గౌడ్, మాసాడి నారాయణ, రుకుం తిరుపతి, రఘు, భాస్కర్ గౌడ్, రుకుం సంతోష్, మామిడాల రాజేశం,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు సీట్లు లంబాడాలకు, ఆరు సీట్లు ఆదివాసీలకు

### టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి

**యదార్థవాది, బోథ్, 15 నవంబరు :** ఆదివాసీలు, లాంబాడాలు కాంగ్రెస్ కు రెండు కళ్లలాంటివారని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు భోథ్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో అయన పాల్గొన్నారు. తెలంగాణలో 12 అసెంబ్లీ స్థానాల్లో 6 లాంబాడాలకు, 6 ఆదివాసీలకు ఇవ్వాలని నిర్ణయిం చింది. బలరాం నాయక్ పెద్దమనసుతో ఆదివాసీ బిడ్డకోసం ఇల్లందు సీటు వదులుకుండు. పదవి కంటే ప్రజలకు మేలు జరగడం ముఖ్యమని ఆయన తన ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసారు. ఓటు చీలిపోకుండా కూడాల్సిన బాధ్యత మీపై ఉంది. తెలంగాణ వచ్చి పదేళ్లయినా బోథ్ కు నీళ్లెందుకు రాలేదు ? ఇక్కడి ప్రజలకు పోడు భూములకు పట్టాలు ఎందుకివ్వలేదు ? తండాలను పంచాయితీలు చేశామని చెప్పుకునే కేసీఆర్ ఎన్ని పంచాయతీలకు భవనాలు కట్టించారు ? గ్రామసర్పంచులకు వేల కోట్ల బకాయిలు ఇవ్వక ప్రభుత్వం వారిని ఆత్మహత్యలకు ఉసిగొల్పింది. కేసీఆర్ తన మేధస్సును రంగరించి కాళేశ్వరం కట్టిన అని చెప్తుండు. కట్టిన మెడిగడ్డ మూడేళ్లలో కుంగిపోయింది... అన్నారం పగిలిపోయింది.

బోథ్ కు నీళ్ల రాకపోవడానికి ఈ దద్దమ్మ సీఎం కేసీఆరే కారణం. ఇక్కడి కుప్టీ ప్రాజెక్టు పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి. బోథ్ కు డిగ్రీ కాలేజీ రావాలంటే ఈ గడ్డపై



కాంగ్రెస్ గెలవాలి. ఒక్కసారి ఈ బోథ్ గడ్డపై కాంగ్రెస్ ను గెలిపించండి. డిసెంబర్ 31లోపు బోథ్ ను రెవెన్యూ డివిజన్ చేసే జిమ్మేదారి నాదని అన్నారు. కుప్టీ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి ప్రారంభోత్సవానికి వచ్చే బాధ్యత నాది. ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట అడవుల వరకు కాంగ్రెస్ ను గెలిపించండి. ఆదిలాబాద్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాం. దొరలపాలన పోవాలి.. ఇందిరమ్మ రాజ్యం రావాలి. అప్పుడే పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది. మాట తప్పని మడమ తిప్పని నాయకురాలు. సోనియమ్మ. సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో కేసీఆర్ వెన్నులో వణుకు పుట్టిందని అన్నారు.

## వినూత్న రీతిలో సతీమణి ప్రచారం

**యదార్థవాది, కోరుట్ల, 15 నవంబరు :** పట్టణంలోని 25 వ వార్డులో బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల డా.సంజయ్ ని గెలిపించాలని వినూత్న రీతిలో పతి కోసం డాక్టర్ సంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తి ప్రచారం నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా పట్టణంలోని 25 వార్డులో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపుకై సంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తి ఇంటింటికి తిరుగుతూ బీడీలు చుట్టుతూ , కూరగాయలు కోస్తూ వినూత్నంగా ప్రచారం నిర్వహించి పలువురుని ఆకర్షింపజేశారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు లబ్ధి పొందే పథకాలను చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ



ప్రచారంలో దీప్తి తోపాటు మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, బలిజ పద్మ ,ఆడెపు కమల,యాటం పద్మ , కో ఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి, మాజీ కౌన్సిలర్ గంద్ర శిల్ప,నాయకులు సయ్యద్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు..

## చంద్రబాబుకు గుండె సమస్య

(మొదటి పేజీ తరువాయి భాగం)

చంద్రబాబు? ప్రస్తుతం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు.మరో వైపు.. స్కిల్‌స్కాం కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. విచారణను ఏపీ హైకోర్టు రేపటికి వాయిదా వేసింది. రేపు మధ్యాహ్నం 2.15 గంటలకి తిరిగి విచారణ చేపట్టనున్నట్లు ఏపీ హైకోర్టు తెలిపింది. ఇవాళ హైకోర్టులో సీఐడీ తరఫున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించగా.. మరో వైపు చంద్రబాబు కంటి ఆపరేషన్, ఆరోగ్య పరిస్థితి వివరాలను ఆయన తరఫు న్యాయవాదులు హైకోర్టుకు సమర్పించారు. వైద్యుల సూచనల మేరకు నివేదికను మెమో ద్వారా కోర్టుకు అందించారుచంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై బుధవారం ఉదయం హైకోర్టు విచారణ చేపట్టగా.. సీఐడీ తరఫు న్యాయవాదులు పాస్ ఓవర్ అడిగారు. అదనపు అఫిడవిట్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. దీంతో హైకోర్టు విచారణను మధ్యాహ్నం 12.15లకు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. సీఐడీ తరఫు న్యాయవాది ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి అదనపు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ చార్జిషీట్‌పై పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు తరఫు న్యాయవాది ఆయన హెల్త్ నివేదికన మెమో రూపంలో కోర్టుకు అందజేశారు. సమయం అయిపోవడంతో గురువారానికి వాయిదా వేశారు. సీఐడీ హైకోర్టులో అదనపు అఫడవిట్ లో తెలుగుదేశం పార్టీ ఖాతాలకు సంబంధించి వివరాలు కోరామని తెలిపింది. ఈ మేరకు ఇప్పటికే టీడీపీ కార్యదర్శికి నోటీసులు అందజేసినట్లు తెలిపింది. పార్టీల ఖాతాల వివరాలు ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. పార్టీ బ్యాంక్ ఖాతాల వివరాలు ఇవ్వాలని కోరుతూ కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబుకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 18లోగా వివరాలు ఇవ్వాలని అందులో పేర్కొన్నట్లు చెప్పారు.

## లోయలో పడిన బస్సు

(మొదటి పేజీ తరువాయి భాగం)

ఇంకా పెరిగే అవకాశముంది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. కిష్టర్ నుంచి జమ్ముకి వెళ్తుండగా మార్గ మధ్యలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందించారు. గాయపడ్డవారిని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించినట్టు ట్వీట్ చేశారు. దొడ జిల్లా కమిషనర్‌తో ఎప్పటికప్పుడు పరిస్థితులపై ఆరా తీస్తున్నట్టు వెల్లడించారు. గాయపడ్డ వారిని తరలించేందుకు హెలికాప్టర్ ఏర్పాటు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. జమ్ముకి వస్తున్న దారిలోనే బస్ స్కిడ్ అయ్యి లోయలో పడిపోయింది. ఇప్పటికే అధికారులు రెస్క్యూ ఆపరేషన్ మొదలు పెట్టారు. కొంత మందిని రక్షించారు. మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. "జిల్లా అధికారులతో ఇప్పుడే మాట్లాడాను. బస్సు ప్రమాదంపై ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటున్నాను. గాయపడ్డ వాళ్లను హాస్పిటల్‌కి తీసుకెళ్తున్నారు. వీళ్లను తరలించేందుకు హెలికాప్టర్ సర్వీస్ అందుబాటులో ఉంచుతాం. వీలైనంత వరకూ అన్ని విధాలుగా సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం"- జితేంద్ర సింగ్, కేంద్రమంత్రి ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడ్డ వాళ్లు త్వరగా కోలుకోవాలని ట్వీట్ చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు రూ.2 లక్షలు, గాయపడ్డవాళ్లకు రూ.50 వేల పరిహారం అందజేస్తామని ప్రకటించారు.



**తిరువనంతపురం నవంబర్ 15 :** కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం ఈ నెల 17న తెరుచుకోనుంది. ఈ ఏడాది మండల- మకరవిళక్కు వేడుకలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయి. అయ్యప్ప స్వామి భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు కేరళ మంత్రి కే రాధాకృష్ణన్ మంగళవారం చెప్పారు.భక్తుల సౌకర్యం కోసం అధునాతన సాంకేతికతను వినియోగిస్తున్నట్టు తెలిపారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు డైనమిక్ క్యూ కంట్రోల్ సిస్టమ్‌ను అమలు చేస్తున్నామన్నారు.

## జాగో తెలంగాణ బస్సు యాత్రకు లాయర్ల స్వాగతం




**యదార్థవాది, హనుమకొండ,15 నవంబర్ :** తెలంగాణలో అవినీతి, ఆర్థిక దోపిడీ రాజకీయాలను, మత విద్వేష, విభజన నియంతృత్వ పాలనతో అదాని, అంబానిలకు సేవ చేస్తున్న వారిని ఓడిద్దాం.! అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక అధ్వర్యంలో "జాగో తెలంగాణ" పేరుతో తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన బస్సుయాత్ర బుధవారం వరంగల్ కు చేరుకుంది. ఈ సందర్భంగా హన్మకొండ అమరవీరుల స్థూపం వద్ద అదాలత్ సెంటర్ లో న్యాయవాదులు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదిక చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అకునూరి మురళీ, ప్రొఫెసర్ వెంకటనారాయణ, న్యాయవాదులు పులి సత్య నారాయణ, శ్రీనివాస్, రాచకొండ నవీన్, దండు మోహన్, నవీన్ లతో పాటు, పలువురు విద్యార్థి మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## 50 సెంచరీలతో విరాట్ కోహ్లీ ప్రపంచ రికార్డ్




**ముంబై, నవంబర్ 15 :** ముంబై స్టేడియం లో ఎదురుగా సచిన్ మ్యాచ్ చూస్తుండగా, ఆ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టి 50 సెంచరీలతో చరిత్ర సృష్టించారు విరా ట్ కోహ్లీ. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో సెంచరీ తో వన్డేల్లో అత్యధిక సెం చరీలు సాధించిన సచిన్ రికార్డును 49తో సమం చేశారు విరాట్. ఈరోజు ఆ సచిన్ రికార్డును బ్రేక్ చేస్తూ న్యూజీలాండ్ పై మరో సెంచరీతో సచిన్ రికార్డు బద్దలు కొట్టారు. ఈ ప్రపంచకప్ లో ఇప్పటి వరకూ 10 మ్యా చ్లు ఆడిన కోహ్లీ ఎనిమిది మ్యాచ్లలో అద్భుత ప్రద ర్శన చూపించాడు. ఎని మిది మ్యాచ్లలో మూడు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలు సాధించి టాప్ స్కోరర్గా నిలిచాడు. సెంచరీలతోనే కాకుండా విరాట్ మరో సచిన్ రికార్డ్ బ్రేక్ చేశారు. ఈ ప్రపంచకప్లో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకూ 694 పరుగులతో సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేశారు. ఇప్పటివరకు ఒక ప్రపంచకప్ ఎడిషన్లో అత్యధిక పరుగులు సాధించిన రికార్డు సచిన్ పేరిట ఉండేది. దానిని ఈరోజు విరాక్ బ్రేక్ చేశారు.

## ఇల్లందులో 10 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ

### బరిలో20 మంది అభ్యర్థులు

**యదార్థవాది,ఇల్లందు- 15, నవంబర్ :** ఇల్లందు బరిలో 10 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఇక అసెంబ్లీ బరిలో 20మంది అభ్యర్థులు మిగిలారు. నవంబర్ 30న జరుగునున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సుమారు 30 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. బుధవారం నామినేషన్ల ఉపసంహరణలో 10 మంది విత్ డ్రా అయ్యారని ఎన్నికల అధికారి కాశయ్య తెలిపారు. సూర్యపాక నాగేశ్వరరావు, బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్, వాంకుడోత్ మంగీలాల్, భూక్య మంగీలాల్, అంగోతు నమోదర్ నాయక్, గుండెబోయిన నాగమణి, బానోత్ మోహన్ జి, ఇస్లావత్ హరికిషన్, బానోత్ స్రవంతి, పూనెం సురేందర్ లు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. దీంతో ఇపుడిక ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు ఉన్నారని వివరించారు.

దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొనివచ్చారు.

● ఈటల రాజేందర్

**యదార్థవాది, హుజురాబాద్, 15 నవంబరు :** హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం బ్రాహ్మణపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఈటల రాజేందర్. డప్పులు హారతులతో స్వాగతం పలికిన గ్రామస్తులు. వీరతిలకం దిద్దిన మహిళలు. బలహీనవర్గాలకు రాజ్యాధికారం రాలేదు కాబట్టి మోదీ గారు హామీ ఇచ్చారు. దీన్ని తెలంగాణ అంతా అందిపుచ్చుకోవాలి. మొత్తం తెలంగాణ ఓట్లు వేస్తేనే బీసీ సీఎం సాధ్యం అవుతుంది అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కట్టుకోవడానికి డబ్బులు ఇస్తాం. సొంత ఇంటికల నిజం చేస్తామన్నారు. పిల్లలకి ఇంగ్లీష్ మీడియం విద్య, నాణ్యమైన వైద్యం ఉచితంగా, ముసలివాళ్లు ఇద్దరికీ పెన్షన్ అందజేస్తాము. రైతు కూలీలులకు కూడా 5 లక్షల భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు..

మహిళలకు ఇన్సూరెన్స్ డబ్బులు బిజెపి ప్రభుత్వాన్ని భరిస్తుంది అన్నారు. ఒక్క కేజీ తరుగులేకుండా ధాన్యం కొనుగోలుచేస్తాము. మొత్తం దేశంలో బెల్ట్ షాపులు పెట్టి తాగిపించడంలో తెలంగాణ నంబర్ వన్. మద్యం మీద ఆదాయం 10,700 కోట్లు ఉంటే 45 వేల కోట్లు అయ్యింది.

బెల్ట్ షాపులు బంద్ చేస్తే జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొనివచ్చారు. కేంద్రం నిధులు ఇవ్వకపోతే గ్రామపంచాయితీ సఫాయి కార్మికులకు కూడా జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. నీకు ఉన్న అప్పు మాత్రమే అప్పు కాదు.. ప్రభుత్వ అప్పు కూడా నీ తలకు పడుతుంది. తెలంగాణలో పుట్టబోయే బిడ్డమీద కూడా లక్ష 25 వేల రూపాయల అప్పుతో పుడుతుంది. ఉపఎన్నికల్లో నన్ను కేసీఆర్ చాపను రాకినట్టు రాకిండు. నేను ఈసారి డబ్బులు ఖర్చుపెట్టే స్థితిలో లేను. ధైర్య లక్ష్మి మాత్రమే నా దగ్గర ఉంది. కంచే చేనును మేసింది. కట్టుకున్నవాడే కాలయముడు అయ్యాడు. కేసీఆర్ కు ఓటు వేసినందుకు మాఘూములు గుంజుకున్నారు అని గజ్వేల్ వారు ఆవేదన చెందుతున్నారు. ఆవేదన తీర్చేందుకే కేసీఆర్ ను ఓడించడానికి వెళ్తున్నాను. నిరుద్యోగుల చావులుఆపుతాను. పెన్షన్ ఇస్తే సంబర పడుతున్నాము. పిల్లలకి ఉద్యోగాలు ఇవ్వలేదు అనే విషయం మర్చిపోతున్నాము.

## రాజగోపాల్ రెడ్డికి ఘనస్వాగతం

**యదార్థవాది, మునుగోడు, 15 నవంబరు :** ఎమ్మెల్యే పదవి అంటే సైరన్ కారు, హోదా కాదు. అది ఒక బాధ్యత.." అని అన్నారు మనుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. నాంపల్లి మండలం, నెవిళ్ళగూడెం గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మహిళలు, ప్రజలు అంతా.. మంగళ హారతులు, కోలాటాలతో స్వాగతం పలికారు. ఉప ఎన్నికల్లో తనను ఓడించడానికి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఈ గ్రామానికి వచ్చిండు. అతనికి పాపం తగిలింది.. టికెట్ కూడా రాలే.. అని అయన అన్నారు.

తన దెబ్బకు మునుగోడు ప్రజల కాళ్ళు మొక్కి కడుపులో తలకాయ పెట్టి ఓట్లేపిచ్చుకున్నాడు కెసిఆర్. రాజగోపాల్ రెడ్డి ని ఓడించాలంటే కూసుకుంట్ల ఒక్కడే సరిపోడని.. ప్రభుత్వమం తా మీ కాళ్ళ దగ్గరికి వచ్చిందన్నారు. ఇల్లు లేవు.. రేషన్ కార్డు లేవు.. పెన్షన్లు రాలేదని.. అసెంబ్లీలో ఎంత చెప్పినా కూడా కేసీఆర్ పట్టించుకోలేదు అన్నారు. ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని.. మునుగోడు నుంచి భారీ మెజారిటతో గెలిపించాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కామారెడ్డి లో రేవంత్ రెడ్డి గెలుపు గోడమీద రాత

**యదార్థవాది, జగిత్యాల, 15 నవంబరు :** సీఎం కేసీఆర్ కు ఓటమి భయం పట్టుకుందని, కామారెడ్డి లో రేవంత్ రెడ్డి గెలుపు ఖాయమేనని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి లో రేవంత్ రెడ్డి గెలుపు గోడమీద రాత అని, కామారెడ్డి లో రేవంత్ రెడ్డి గెలుపు ఖాయం అయిందని తెలిసి, సీఎం కేసీఆర్ మళ్లీ గజ్వేల్ కు పోతున్నారన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లు ఇప్పటికైనా తెలుసుకున్నారని, తెలంగాణ ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకుంటున్నారన్నారు.

ఎట్లున్నా హుస్నాబాద్ ఇప్పుడు ఎట్లా అయిందని.. హుస్నాబాద్ పట్టణాన్ని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పరిచానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ తెలిపారు.మంగళవారం హుస్నాబాద్ మున్సిపాలిటీలో 2,7,14, 17వ వార్డులలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులలో ఇల్లు,ఇల్లూ తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని పట్టణవాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ కు మంగళహారతులతో, కోలాటాలతో, బతుకమ్మలు, బోనాలతో స్వాగతం పలుకుతూ పూలమాలలు వేసి శాలువాతో సతీష్ కుమార్ ను సత్కరిస్తూ తమ మద్దతు తెలిపారు. 2014కు ముందు హుస్నాబాద్ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని ఇప్పుడు అభివృద్ధికి చిరునామాగా మారిందని వేలకోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసామని.. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన 2023 బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరించారు. కేసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పేరుతో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని.. ఈ పథకం వల్ల 93 లక్షల కుటుంబాలకు లబ్ది



చేకూరుతుందన్నారు, మహిళా సమైక్యలకు సొంత భవనాలు, రాష్ట్రంలోని అనాథల కోసం ప్రత్యేక పాలసీ, జర్నలిస్టులకు 15 లక్షల నగదు రహిత వైద్య బీమా, కేసిఆర్ ఆరోగ్య రక్ష పథకం ద్వారా బీమాపరిమితి 15 లక్షలకు పెంపు, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయలు జీవన భృతి, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను మళ్లీ అధికారంలోకి రాగానే ఇవ్వనున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన పార్టీ,తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు పాలించిన కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని, బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి కేసిఆర్, కాంగ్రెస్, బిజెపి పార్టీల ముఖ్యమంత్రి ఎవరో చెప్పాలని ప్రతిపక్ష పార్టీల నాయకులను సతీష్ కుమార్ ప్రశ్నించారు. లీడర్, క్యాడర్ లేని ఎలక్షన్ టూరిస్ట్ పార్టీలను, ఇంకా వారి మాయమాటలను నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరన్నారు.ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరొకసారి పట్టం కడతారని సతీష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

## రూపారంపేట శివాలయం రహదారికి మహర్దశ

● సిమెంటు రోడ్డును ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ

● 3 కోట్ల రూపాయల పైగా ఖర్చుతో సిమెంట్ రోడ్డు నిర్మాణం

**యదార్థవాది, బద్వేలు, 15 నవంబరు :** బద్వేలు రూపారం పేట శివాలయానికి సిమెంట్ రోడ్డు నిర్మించారు. ఇందుకు దాదాపు మూడు కోట్ల రూపాయల పైగా ఖర్చు చేశారు. రూపారం పేట శివాలయానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ ఆలయానికి వెళ్లేందుకు సరైన రహదారి మొదటినుంచి లేదు. కార్తీక మాసంలో శివాలయానికి వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రతి వర్షాకాలంలో ఈ రహదారి దారుణంగా తయారవుతుంది. రహదారి గురించి బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డి సి గోవింద్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారు. బద్వేలు నెల్లూరు రోడ్డు జాతీయ రహదారి నుండి శివాలయం అవతలి వరకు రోడ్డు నిర్మాణం మొట్టమొదటిసారి చేశారు. బుధవారం ఈ రహదారి నీ కడప



పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్ అవినాష్ రెడ్డి బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా సంయుక్తంగా ప్రారంభించారు పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడా చైర్మన్ సింగ సాని గురు మోహన్ బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ లు గోపాల్ స్వామి సాయి కృష్ణ మున్సిపల్ కమిషనర్ కె.వి కృష్ణారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మునయ్య, వైసిపి నాయకులు సింగ సాని శివయ్య సుందర రామిరెడ్డి ఇంకా పలువురు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## మంథనిలో సంచరిస్తున్న అక్రమ వాహనాలను అదుపు చేయండి

● ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసిన ఇనుముల సతీష్

**యదార్థవాది, మంథని, 15 నవంబరు :** అసెంబ్లీ ఎన్నికల వేళ మంథని నియోజకవర్గ పరిధిలో సంచరిస్తున్న గుర్తు తెలియని అక్రమ వాహనాలను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుండి మొదలు మంథని అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.హనుమ నాయక్ వరకు మంథని డివిజన్ అసెంబ్లీ ఎన్నికల మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్ ఫిర్యాదు చేశారు.

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడానికి గాను కొందరు మంథని నియోజకవర్గ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ అద్దాలతో పలు వాహనాలు తిరుగుతున్నాయని తెలిపారు.

ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలకు చెందిన పలు వాహనాల్లో సంచరించే అట్టి వాహనాల్లో హంతకులు,అనుమానితులు తిరుగుతున్నారా లేదా సామాన్యులు తిరుగుతున్నారో అర్థము కానీ పరిస్థితి ఉందని అన్నారు.గతంలో కూడా ఈ ప్రాంతంలో కూడా ఈ విదంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాల్లో వచ్చి పలు నేర ఘటనల్లో పాల్గొన్న చరిత్రలు కూడా




ఉన్నాయన్నారు

అసెంబ్లీ ఎన్నికల సమయంలో మంథని నియోజకవర్గ పరిధిలో తిరుగుతున్న అక్రమ అడ్రస్ లేని వాహనాలపై సీరియస్ గా దృష్టి సారించి పలు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి కి ,రాష్ట్ర డిజిపికి,జిల్లా కలెక్టర్ కి,రామగుండం పోలీస్ కమిషనర్ కి,మంథని అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. హనుమ నాయక్ కి వినతిపత్రాలను అందించి ఇనుముల సతీష్ ఫిర్యాదు చేశారు.



**యదార్థవాది, నాగర్ కర్నూల్, 15 నవంబరు :** యాదవుల అభివృద్ధి కి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కృషి చేస్తున్నారని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఇడమోని లాలు యాదవ్ అన్నారు. బుధవారం లింగాల మండల పరిధిలోని అం బట్ పల్లి గ్రామంలో యాదవ కులస్థులం కొలిచే దేవత ,పెద్దమ్మ గుడి నిర్మాణానికి జిల్లా అధ్యక్షులు ఇడమోని లాలు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ్ లు ఐక్యంగా ఉండాలని అందుకు గత మూడు నెలల క్రితం ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు 5 లక్షల నిదులు మంజూరు చేయడం తో పెద్దమ్మ గుడి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పెద్దమ్మ గుడి నిర్మించేందుకు స్థలం దాత గ్రమానికి చెందిన సలేశ్వరం రెడ్డి జ్ఞాపకార్థం స్థలం 500 గజాలు భూమి వారి కుమారుడు ఉసెందర్ రెడ్డి వారి స్వంత భూమి గ్రామనికి అనుకొని ఉండడం తో వారు స్థలం వితరణ చేశారు. వారికి యాదవ సంఘం నాయకులు ఉసెందర్‌రెడ్డికి శాలువాలతో ఘనంగ సన్మానించారు. ఈ కార్యక్రమం లో లింగాల మండల అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్.గ్రామ యాదవ సంఘం నాయకులు నగేష్ యాదవ్.కొత్త చెరువు తండా సర్పంచ్ మొగిలి మల్లేష్ యాదవ్. సురపూర్ సర్పంచ్ భర్త భాత్మ శ్రీనివాస్ యాదవ్. గ్రామ యాదవ సంఘం నాయకులు బద్దుల లక్ష్మయ్య. భైకాని స్వామి. నాగులు. వెంకటయ్య. ఉషయ్. ముంత ఉషయ. దాసరి యధయ. బద్దల సేశయ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో ఇద్దరు మృతి

**యదార్థవాది, జగిత్యాల, 15 నవంబరు:** జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామం వద్ద జాతీయ రహదారిపై జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు... జగిత్యాల వైపు వస్తున్న కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది.. ఈ ప్రమాదంలో ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన భాస్కర్, జగిత్యాల గ్రామీణ మండలం హబ్సీపూర్ గ్రామానికి చెందిన మహేశ్ అక్కడిక్కడే మృతి చెందగా అందులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు గాయపడ్డారు.. క్షత గాత్రులను జగిత్యాల ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. కారు అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

## కేసీఆర్‌కు రేవంత్ సవాల్

**యదార్థవాది, కామారెడ్డి, 15 నవంబరు:** సీఎం కేసీఆర్ కు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 24 గంటల ఉచిత విద్యుత్ పై కామారెడ్డి చౌరస్తాలో చర్చకు సిద్ధమనిఅన్నారు. 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే అటు కొడంగల్ లో ఇటు కామారెడ్డిలో నేను నామినేషన్ ఉపసంహరించు కుంటానని అన్నారు. సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ ఉపసంహరణకు టైం ఉంది. లాగ్‌బుక్‌లు తీసుకుని కామారెడ్డికి రా కేసీఆర్ అని అన్నారు.

## సూర్యాపేటలో కాంగ్రెస్ కార్యకర్తల తిరుగుబాటు

**యదార్థవాది, సూర్యాపేట, 15 నవంబరు:** సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగబడ్డారు. బుధవారం నాడ రెబెల్ గా నామినేషన్ వేసిన పటేల్ రమేష్ రెడ్డికి బుజ్జగించడానికి పార్టీ నేత మల్లు రవి ఇంటికి వెళ్లి మాట్లాడారు. తరువాత ఢిల్లీలోని పార్టీ అగ్రనేతలతో మాట్లాడించారు. ఏఐసిసి పెద్దలు బుజ్జగిం పుతో పోటీ నుండి తప్పుకోవడానికి పటేల్ రమేష్ రెడ్డి అంగీకరిం చారు. దాంతో అయన అనుచరులు, స్థానిక నేతలు మండిప డ్డారు. పటేల్ రమేష్ రెడ్డి వెనక్కి తగ్గడంతో కార్యకర్తల ఆగ్రహం ఒక్కసారిగా బయటపడింది. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నేత మల్లు రవి మీద దాడికు దిగారు. పటేల్ రమేష్ రెడ్డి నామినేషన్ ఉపసంహరణ చేయకుండా కార్యకర్తలు, నాయకులు అడ్డుకుం టానికి ప్రయత్నించడంలో పోలీసులు స్వల్ప లాఠీ ఛార్జ్ చేసారు.

## ఓటర్ కు స్నానం చేయించిన బీఆర్ఎస్ కార్యకర్తలు

**యదార్థవాది, యాదాద్రి భువనగిరి, 15 నవంబరు:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని రాంపూర్ తండాలో బీఆర్ఎస్ కార్యకర్తలు వినూత్నంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఓ వ్యక్తి స్నానం చేస్తున్న సమయంలో అక్కడికి వెళ్లి అతనికి స్నానం చేయిస్తూ మా ఓటు కారు గుర్తుకు వేసి, ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతని గెలిపించాలని సదరు కార్యకర్తలు ఓటర్లను అభ్యర్థించారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సీపీ

**యదార్థవాది, రాచకొండ, 15 నవంబరు:** రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహన్ బుధవారం నాడు కొత్త గూడ, పెద్ద అంబర్ పేట పోలీసు స్టేషన్ల పరిధిలోని పోలీసు చెక్ పోస్టులను సందరర్శించి ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలిం చారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చేయాల్సిన తనిఖీల మీద సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్టు గా కమిషనర్ పేర్కొన్నారు. అవసరమైన చోట మరిన్ని చెక్ పోస్టు లను ఏర్పాటు చేస్తున్నట్లు అక్రమ నగదు తరలింపును అడ్డుకోవ డానికి పలు చర్యలు తీసుకుంటున్నట్టు కమిషనర్ తెలిపారు.

# పార్టీలకు రెబల్స్ గుబులు

**యదార్థవాది, హైదరాబాద్, 15 నవంబరు :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం ముగిసింది. స్క్రూటినీ కూడా పూర్తయింది. ఇక మిగిలింది ఉపసంహరణ మాత్రమే. రేపటితో ఆ గడువు కూడా ముగియనుంది. దీంతో బరిలో మిగిలేది ఎవరో తేలిపోనుంది. రాష్ట్రంలో ప్రధానంగా గజ్వేల్, మేడ్చల్, కామారెడ్డిలో అత్యధికంగా నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక రెబల్స్ విషయానికి వచ్చే సరికి బీజేపీ, బీఆర్ఎస్‌కు పెద్దగా ఇబ్బందులు లేవు. కానీ, కాంగ్రెస్ 15 స్థానాల్లో రెబల్స్ తలనొప్పిగా మారారు. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు రెబల్ బెడద దడ పుట్టిస్తోంది. పలు స్థానాల్లో టికెట్ ఆశించి భంగపడ్డ నేతల్లో కొందరు పార్టీలు మారితే, మరికొందరు మాత్రం రెబల్‌గా బరిలో దిగి సవాల్ విసురుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో పటాన్‌చెరు నుంచి అభ్యర్థిగా నీలం మధు పేరును ముందుకు ప్రకటించారు. అయితే చివరి నిమిషంలో కాట శ్రీనివాస్‌గౌడ్‌ను పేరును అధిష్టానం ఖరారు చేసింది. దాంతో అసంతృప్తికి గురైన నీలం మధు బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ వేసి, కాంగ్రెస్ అభ్యర్థిపై యుద్ధం ప్రకటించారు. నారాయణఖేడ్ సీటుపై వివాదం రేగినా తెర వెనుక నుంచి మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ మంతనాలు జరపడంతో చివరి నిముషంలో అభ్యర్థిని మార్చింది కాంగ్రెస్. సురేష్ షెట్కార్ ప్లేసులో సంజీవరెడ్డికి టికెట్ కేటాయించింది. ఇక వనపర్తి స్థానానికి మొదట తన పేరు ప్రకటించి మూడో జాబితాలో మరొకరికి కేటాయించడంపై పీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ చిన్నారెడ్డి రాష్ట్ర నేతల వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. చెన్నూరు నుంచి గడ్డం వివేక్ వెంకటస్వామికి టికెట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఎప్పుడైతే వివేక్ పార్టీలోకి వచ్చారో ఇక టికెట్ రాదనుకున్న బోడ జనార్దన్.. జాబితాలో పేరు లేదని తేలిన తరువాత పార్టీకి రాజీనామా చేశారు. వెంటనే గులాబీ దండులో చేరారు. ఎన్నికల టైంలో బోడ జనార్దన్ రాజీనామా కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ అని చెప్పొచ్చు. ఇక శేరిలింగంపల్లి కాంగ్రెస్ టికెట్‌ను జైపాల్, రఘునాథ్, సత్యంరావు ఆశించారు. కానీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన జగదీశ్వర్‌గౌడ్‌కు టికెట్ ఇచ్చింది హైకమాండ్. దాంతో సత్యంరావు రెబల్‌గా తిరుగుబాటు జెండా ఎగుర వేశారు. ఇల్లందులో టికెట్ ఆశించి భంగపడ్డ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు చీమల వెంకటేశ్వర్లు సహా పలువురు బరిలో నిలిచారు. పినపాకలోనూ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా విజయ గాంధీ తిరుగుబాటు జెండా ఎగురవేశారు. అదేవిధంగా సూర్యాపేటలో పటేల్ రమేష్‌రెడ్డి, నర్సాపూర్‌లో గాలి అనిల్‌కుమార్ , ఆదిలాబాద్‌లో సంజీవరెడ్డి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఇటు బోథ్‌లో వన్నెల అశోక్, జుక్కల్‌లో గంగారాం కాంగ్రెస్ రెబల్‌గా బరిలో నిలిచారు. సూర్యాపేటలో కాంగ్రెస్‌లో ఐదో జాబితా అక్కడ చిచ్చుపెట్టింది. పార్టీ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న రమేశ్ రెడ్డిని కాదని రాంరెడ్డి దామోదర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో అసమ్మతి జ్వాల రగులుకుంది. పటేల్ రమేశ్‌రెడ్డి నామినేషన్ వేశారు.కాంగ్రెస్ పార్టీలో ఈ రెబల్స్ బెడద గుబులు పుట్టిస్తోంది. నామినేషన్ల ఉపసంహరణకు ఇంకా కొన్ని గంటలే మిగిలింది. దీంతో అధిష్టానం రంగంలోకి దిగింది. రెబల్స్ అభ్యర్థులను బుజ్జగించే పనిలో పడింది. ఆ బాధ్యతను కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డికి అప్పగించారట. అసంతృప్త నేతలతో మాట్లాడి, రెబల్ బెడద లేకుండా చేసేలా కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించింది.ఇక బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు రెబల్స్ బెడద లేకపోయినా ఆయన పోటీ చేస్తున్న గజ్వేల్, కామారెడ్డిలో రాష్ట్రంలోనే అత్యధిక నామినేషన్లు దాఖలు కావడం ఆయను ఆందోళనకు గురిచేస్తోంది. అభ్యర్థులందరి తరపున సభలు నిర్వహిస్తున్న కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డిలో నామినేషన్లు వేసినవారిని ఉపసంహరించే బాధ్యతను పార్టీ నేతలకు అప్పగించారు. గజ్వేల్‌లో ట్రబుల్ షూటర్ హరీశ్‌రావు రంగంలోకి దిగారు. కామారెడ్డిపై కేటీఆర్ దృష్టిపెట్టారు. ఉద్యోగాలు రాలేదని, పరిహారం ఇవ్వలేదు, భూములు ఆక్రమించారన్న ఆగ్రహంతో గజ్వేల్, కామారెడ్డిలో సామాన్యులు సైతం నామినేషన్లు వేశారు. మరోవైపు ఈటల రాజేందర్, రేవంత్‌రెడ్డి కూడా ఆయా నియోజకవర్గాల్లో బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో వీలైనంత వరకు నామినేషన్లు ఉప సంహరించేందుకు బీఆర్ఎస్ నేతులు ప్రయత్నిస్తున్నారు. సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగిస్తున్నారని తెలుస్తోంది.



# దీపిక బెదిరింపులకు భయపడేది కాదు!

అలాంటి నటి జీవితంలో ఎన్ని ఎత్తు పల్లాలు చూసి ఉంటుందో గెస్ చేయొచ్చు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తానెంత ధైర్యవంతురాలే ప్రపంచానికి చాటి చెప్పింది. బాలీవుడ్ లో ఐశ్వర్యారాయ్ తర్వాత ఆ రేంజ్ ఫాలోయింగ్ ని సంపాదించుకున్న నటి దీపికా పదుకొణే. అంచలంచెలుగా ఇండస్ట్రీలో ఎదిగి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంది. అటుపై రణవీర్ సింగ్ ని పెళ్లాడి సెలబ్రిటీ ఫ్యామిలీ ఇంట కోడలిగా అడుగు పెట్టింది. ఆ తర్వాత అమ్మడి జర్నీ మరింత వేగం పుంజుకుంది. ఇక ఎదిగే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంది. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ అయిన నటి దీపిక.

అలాంటి నటి జీవితంలో ఎన్ని ఎత్తు పల్లాలు చూసి ఉంటుందో గెస్ చేయొచ్చు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తానెంత ధైర్యవంతురాలే ప్రపంచానికి చాటి చెప్పింది. నాకు ఏదైనా సబబు అనిపిస్తే దాన్ని బలంగా నమ్మి ముందుకెళ్లిపోతా. నేను ఎవరికీ బయపడే రకాన్ని కాదు. ఢిల్లీ జెఎన్ యూ విద్యార్థుల తరుపున అలాగే నిలబడ్డా. ఆ సమయంలో ఎన్నో బెదిరింపులొచ్చాయి. రకరకాల మనుషుల నుంచి ఒత్తిళ్లు ఎదుర్కున్నాను. అయినా వేటిని లెక్క చేయలేదు. విలువలు ..నిర్భీతి ఉన్న కుటుంబ వాతావరణంలో పెరిగాను. ఒకవేళ నేను చేసింది తప్పు అయితే దాన్ని సరిదిద్దుకోవడానికి..సారీ చెప్పడానికి ఏమాత్రం సిగ్గుపడను' అని అన్నారు. ఇంకా ఆమె మాట్లాడుతూ.. 2014లో తీవ్ర మానసికం కుంగుబాటుకు గురయ్యాను. ఆ తర్వాత నా మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పనిగా భావిస్తున్నాను. తీరిక లేకుండా పనిచేయడం నాకో మార్గంలా కనిపించింది. నన్ను నేను ఓ వర్క్ హాలిక్ గా చెప్పుకోవడానికి గర్వపడతా. కానీ పనిలో పడిపోయి సర్వం మర్చిపోయి రకరకాల ఇబ్బందులు పడేతంగా మాత్రం పనిచేయను. అన్నింటికంటే మానసిక ప్రశాంతత అనేది చాలా ముఖ్యం. అది లేని జీవితం వ్యర్థం. అందుకే స్వేచ్ఛకు కావాల్సిన సమయాన్ని ఇస్తాను' అన్నారు.

# స్పార్క్ బ్యూటీ అందాల మెరుపులు..!



ఈవెంట్ లో భాగంగా ముందు ఇచ్చిన ఫోటో షూట్ ఆడియన్స్ ని అలరిస్తుంది. బ్లాక్ కలర్ డ్రెస్ లో వైట్ పూల డ్రెస్ వేసుకున్న రుక్సర్ గ్లామర్ షో చేస్తూ అలరించింది. తెలుగులో చేసింది 3 సినిమాలే అయినా రుక్సర్ యూత్ ఆడియన్స్ కి బాగా దగ్గరైంది. కన్నడలో కెరీర్ మొదలు పెట్టిన అమ్మడు టాలీవుడ్ లో ఆకతాయి సినిమాతో తెరంగేట్రం చేసింది. ఆ సినిమాలో ఆమెను చూసిన మేర్లపాక గాంధీ నానితో చేసిన కృష్ణార్జున యుద్ధం సినిమాలో హీరోయిన్ గా తీసుకున్నారు. నాని రుక్సర్ ఇద్దరి పెయిర్ ఆ సినిమాలో ఇంప్రెస్ చేసింది. సినిమా కమర్షియల్ గా అంతగా వర్క్ అవుట్ కాకపోయినా సరే రుక్సర్ కి మంచి క్రేజ్ వచ్చింది. ఆ క్రేజ్ తోనే అల్లు శిరీష్ తో ఏబిసిడి సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఆ సినిమా నిరాశపరచగా రుక్సర్ కెరీర్ డైలమాలో పడింది. ఈలోగా హిందీలో బంగ్రా పా లే సినిమాలో నటించిన రుక్సర్ మళ్లీ తెలుగులో అశోక వనంలో అర్జున కళ్యాణం ఆఫర్ వచ్చింది. ఆ సినిమాలో ఆమె పాత్ర నిడివి తక్కువే కానీ ఆమెనే లీడ్ హీరోయిన్ అన్నట్టుగా చూపించారు. ఆ సినిమా తర్వాత మళ్లీ విక్రాంత్ హీరోగా వస్తున్న స్పార్క్ తో ప్రేక్షకుల ముందుకు వస్తుంది రుక్సర్. శుక్రవారం రిలీజ్ అవుతున్న ఈ సినిమా ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటుంది రుక్సర్ ధిల్లాన్. ఈవెంట్ లో భాగంగా ముందు ఇచ్చిన ఫోటో షూట్ ఆడియన్స్ ని అలరిస్తుంది. బ్లాక్ కలర్ డ్రెస్ లో వైట్ పూల డ్రెస్ వేసుకున్న రుక్సర్ గ్లామర్ షో చేస్తూ అలరించింది. ఈ మాత్రం స్కిన్ షో చేయకపోతే ఇక్కడ కష్టమని భావించిందో ఏమో కానీ రుక్సర్ లేటెస్ట్ ఫోటో షూట్ కుర్రాళ్లని డిస్టర్బ్ చేస్తున్నాయి. స్పార్క్ ఈవెంట్ లో రుక్సర్ క్రేజీ లుక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నిలిచాయి. టాలెంట్ చూపించనిదే ఇక్కడ వర్క్ అవుట్ అయ్యేలా లేదని గట్టిగానే ఫిక్స్ అయినట్టు ఉన్న రుక్సర్ తన రెగ్యులర్ ఫోటో షూట్స్ తో కూడా సోషల్ మీడియా ఫాలోవర్స్ ని అలరిస్తుంది. స్పార్క్ ఈవెంట్ లో తన అందాల మెరుపులను చూపిస్తున్న రుక్సర్ కి ఈ సినిమా సక్సెస్ అయ్యి ఆమెకు ఇంకా చాలా సినిమాల్లో అవకాశాలు రావాలని ఆశిస్తున్నారు ఆడియన్స్. స్పార్క్ సినిమాలో రుక్సర్ తో పాటుగా మెహ్రీన్ కూడా వన్ ఆఫ్ ది హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా మీద ఈ ఇద్దరి హీరోయిన్స్ చాలా గట్టి నమ్మకంతో ఉన్నారు.

# కొత్త లోకంలోకి.. ఎన్‌బికె ఫాంటసీ మల్టీవర్స్!



హాలీవుడ్ లో మల్టీవర్స్ ల ట్రెండ్ ఇప్పుడు భారతీయ సినీపరిశ్రమల్లోకి ప్రవేశించింది. మల్టీవర్స్ ల ఎత్తుగడ అసాధారణం. హాలీవుడ్ లో మల్టీవర్స్ ల ట్రెండ్ ఇప్పుడు భారతీయ సినీపరిశ్రమల్లోకి ప్రవేశించింది. మల్టీవర్స్ ల ఎత్తుగడ అసాధారణం. భారీ ఆదాయ ఆర్జనకు ఇది ఒక మార్గం. ఒక సినిమాలోని పాత్రలు మరో సినిమాలోకి ప్రవేశిస్తూ అక్కడ చేసే హంగామా మామూలుగా ఉండదు. ఫాంటసీ.. సైన్స్ ఫిక్షన్ అంశాలతో భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ల పుట్టుకకు ఈ మల్టీవర్స్ లు ఎంతగానో సహకరిస్తున్నాయి. యూనివర్సల్ అప్పీల్ తో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియెన్ ని మెప్పించి బిలియన్ డాలర్ వసూళ్లను సులువుగా సంపాదించగలమని చాలా మంది హాలీవుడ్ మేకర్స్ నిరూపించారు. ఇప్పుడు ఇదే ఫార్ములాను బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకూ అందరూ ప్రయత్నిస్తున్నారు.

బాలీవుడ్ లో యష్ రాజ్ ఫిలింస్ స్పై యూనివర్స్ ఇదే కేటగిరీ. ఇవి ఫాంటసీ కంటే నిజ కథలపై ఆధారపడిన ఫిక్షనల్ కంటెంట్ తో అలరిస్తున్నాయి. వార్ – పఠాన్– టైగర్ ఫ్రాంఛైజీల్లో పాత్రలను కలుపుతూ యష్ రాజ్ ఫిలింస్ బ్యానర్ భారీ ప్రయోగాలు చేస్తోంది. ఇకపై ఇలాంటి ప్రయోగాలు టాలీవుడ్ లోను ఊపందుకోనున్నాయి. నటసింహ నందమూరి బాలకృష్ణ ఇప్పటివరకూ మాస్ యాక్షన్ సినిమాలతో బాక్సాఫీస్ రారాజు అని నిరూపించారు. ఆయన కెరీర్ లో ఎంతో ప్రత్యేకమైన సినిమాలుగా నిలిచిన ఆదిత్య 369, భైరవద్వీపం ఫిక్షన్ కంటెంట్ తో అలరించాయి. ఆదిత్య 369 ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో రూపొందిన ఆసక్తికర డ్రామా. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో ఎంతో అద్భుతంగా తెరకెక్కింది. భైరవ ద్వీపం చిత్రంలోను ఫిక్షనల్ అంశాలు ప్రజల మనసులు దోచుకున్నాయి.

తదుపరి ఆదిత్య 999 మ్యాక్స్ చిత్రంతో బాలయ్య మరో ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. ఫాంటసీ, ఫిక్షన్ అంశాలతో ఈ సినిమా రూపుదిద్దుకుంటుందని బాలయ్య వెల్లడించారు. మరోవైపు ఎన్బీకే మల్టీవర్స్ ట్రెండ్‌లోకి అడుగుపెడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ట్రెండ్ ని అనుసరించి ఏదైనా కొత్తదనం నిండిన ప్రయత్నం చేయాలని ఎన్బీకే భావిస్తున్నారని సమాచారం. మల్టీవర్స్‌గా రూపొందించడానికి స్కోప్ ఉన్న పౌరాణిక ఫాంటసీ మూవీ కోసం 'హనుమాన్' ఫేం ప్రశాంత్ వర్మ బాలకృష్ణను సంప్రదించినట్లు కథనాలొస్తున్నాయి. ప్రశాంత్ వర్మ చెప్పిన లైన్ పై బాలయ్య కూడా ఆసక్తిగా ఉన్నారనే టాక్ వినిపిస్తోంది. నాన్నకు ప్రేమతో మంజుల ఘట్టమనేని! జోంబీ రెడ్డి, కల్కి, విస్మయం వంటి ప్రయోగాత్మక చిత్రాలతో ఆకట్టుకున్న ప్రశాంత్ వర్మ ఇప్పుడు హనుమాన్ లాంటి ఫాంటసీ యాక్షన్ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. భారతదేశపు తొలి సూపర్ హీరో సినిమా ఇదే అంటూ కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ప్రశాంత్ ఇప్పుడు బాలయ్యను డైరెక్ట్ చేయాలని ఉవ్విళ్లూరుతున్నాడు. పౌరాణిక ఫాంటసీ జానర్ లో మల్టీవర్స్ తరహా ప్రయత్నం చేయాలన్నది అతడి ఆలోచన. ప్రశాంత్ వర్మ ఇంతకుముందు బాలయ్యతో కలిసి పని చేసారు. అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె సీజన్ 2 కోసం ప్రోమో కోసం పనిచేశాడు. ప్రోమోలో పాత వెస్ట్రన్ టౌన్ లుక్‌లో బాలయ్యను చూపించి అందరినీ ఆకట్టుకున్నాడు. అతడిలోని ప్రయోగాత్మకత ఎన్బీకేను ఆశ్చర్యపరుస్తుంది. అందుకే ఈ కలయికలో మల్టీవర్స్ కి ఆస్కారం ఉందని గుసగుస వినిపిస్తోంది. ఆదిత్య 369, భైరవద్వీపం చిత్రాల్లో బాలయ్యను తప్ప వేరొక హీరోని ఊహించుకోలేం. ఇప్పుడు మళ్లీ అదే ఛరిష్మాతో ఫాంటసీ డ్రామాలో ఎన్బీకే నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# బ్లౌజ్ అందాల్లో క్యాథరీన్ సయ్యాట!



పింక్ అండ్ సిల్వర్ డిజైన్ తో కూడిన పువ్వుల బ్లౌజ్ అమ్మడిని సంథింగ్ స్పెషల్ గా హైలైట్ చేస్తుంది. క్లీవేజ్ కి న్యూమీనింగ్ లా నిలిచింది. క్యాథరీన్ ట్రెసా ఘాటు పోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు డిజైనర్ దుస్తుల్లో సెగలు పుట్టిస్తుంది. అల్ట్రామోడ్రన్ దుస్తుల్లో నాకెవ్వరు సాటి అనిపిస్తుంది. సొగసరి తనని తాను సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ చేసుకుంటుంది. బికినీ..స్విమ్ షూట్ వంటి వాటిలోనూ క్యాథరీన్ ప్రవేశించిందంటే? ఆ ట్రీట్ వేరే లెవల్లో ఉంటుంది. ఆ రేంజ్ లో అందాల దాడి షురూ చేస్తుంది. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా టర్న్ తీసుకున్న నాటి నుంచి తనలో కొత్త యాంగిల్ ని మరింత హైలైట్ చేస్తుంది. దాంతో బ్యూటీకి సోషల్ మీడియాలో ఫాలోయింగ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. చేతిలో చాన్సులున్నా లేకపోయినా యువత అటెన్షన్ మాత్రం తెలివిగా డ్రా చేస్తుంది. తాజాగా అమ్మడు మరో హాట్ ఫోటోతో అంతర్జాలంలోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా బ్లౌజ్ అందాల్లో సెగలు పుట్టిస్తుంది.

పింక్ అండ్ సిల్వర్ డిజైన్ తో కూడిన పువ్వుల బ్లౌజ్ అమ్మడిని సంథింగ్ స్పెషల్ గా హైలైట్ చేస్తుంది. క్లీవేజ్ కి న్యూమీనింగ్ లా నిలిచింది. అమ్మడి మ్యాకప్ ..నుదిటిన పాపిడి బొట్టు...చెవులీలు.. ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది కొత్తగా ప్రొజెక్ట్ చేస్తున్నాయి. ఇక క్యాథరీన్ పెదాలపై అందమైన నవ్వు.. కళ్లలో భావాలు ప్రత్యేక ఆకర్షణ. ఆ నవ్వు లోతుల్లో కుర్రాళ్లంతా మునిపోవడం ఖాయమే. ప్రస్తుతం ఈఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు తమదైన శైలి కామెంట్లతో హీటెక్కిస్తున్నారు.

క్యాథరీన్ కెరీర్ సంగతి చూస్తే అమ్మడు చివరిగా 'వాల్తేరు వీరయ్య' లో నటించింది. తర్వాత మరో సినిమాతో కనిపించలేదు. హీరోయిన్ గా కెరీర్ ప్రారంభించిన భామ కొన్నాళ్ల పాటు బాగానే అలరించింది.అటుపై అవకాశాలు రాకపోవడంతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా... ఐటం భామగా కొత్త టర్నింగ్ తీసుకుంది. కొన్ని సినిమాలైతే చేసింది గానీ పూర్తి స్థాయిలో అక్కడా బిజీ కాలేదు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.